# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

బుధవారం 10, జులై 2024 16 పేజీలు







మధ్యపేజీలో...

## ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

# ఉమ్మడి జిల్లాలో.. గాడితప్పిన పాలన



మధ్యపేజీలో...

**అమాత్యులారా ఆలకించండి...**

**జిల్లాలో రైతులు, టిఎన్‌జిఓ నేత ఆత్మహత్యాయత్నం**

**పడకేసిన అధికార యంత్రాంగం**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

ఉమ్మడి జిల్లాలో డిప్యూటీ సీఎంగా మల్లు భట్టి విక్రమార్క సీనియర్ మంత్రిగా పేరున్న తుమ్మల నాగేశ్వరరావు తనకంటూ ఒక సొంత బ్రాండ్ ఇమేజ్ కలిగి ఉన్న వ్యక్తిగా పేరున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముగ్గురు మంత్రులున్నా ప్రజా సమస్యల పరిష్కారంలో అంతగా శ్రద్ధ చూపకపోతున్నారా...? ఎవరి నియోజకవర్గానికి వారే పరిమితమై పోయారా...? ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గానికి తమ సొంత క్యాడర్‌కు కేటాయించిన సమయం జిల్లాలోని మిగతా నియోజకవర్గాలకు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు కేటాయించలేకపోతున్నారా...? ముగ్గురు మంత్రులున్నా జిల్లాలో అధికారులు తమ విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారా...? వారం రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యయత్నం చేసుకోగా ఒకరు మరణించారు. మరొకరు కొనఊపిరితో కొట్టుకుంటున్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రధాన పాత్ర పోషించే ఉద్యోగులు ఉమ్మడి ఖమ్మంజిల్లాలో రెండు వర్గాలుగా నిట్టనిలువుగా చీలిపోయారా...? అశ్వారావుపేటలో దళిత సామాజిక వర్గానికి చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్‌ను సిఐ ప్రోత్సాహంతో కింది స్థాయిలో పనిచేసే నలుగురు కానిస్టేబుళ్ల మానసికంగా హింసకు గురిచేసి బలవన్మరణానికి పాల్పడేలా చేశారంటే శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో అర్ధం అవుతోంది. ఇలాంటి ప్రశ్నలే ఇప్పుడు ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని సగటు మనిషిని వేదిస్తున్నాయి.

చెప్పుకోవడానికి ముగ్గురు ధీటైన మంత్రులున్నా ఇంత పెద్ద ఘటనలు ఎందుకు జరుగుతున్నట్లు అనేది ఇప్పుడు ప్రతి ఒక్కరిని తొలుస్తున్న ప్రశ్న. వీటన్నింటి సారాంశమే పాలన పడకేసిందని ఒక్క మాటలో చెప్పొచ్చు.

# పండించే రైతుకే.. పంట సాయం




2లో..

**రైతు భరోసా పై నేడు మంత్రుల వర్క్‌షాప్**

**ప్రజాభిప్రాయ సేకరణ ఖమ్మం నుంచి మొదలు**

**నేడు ఖమ్మం రానున్న డిప్యూటీ సీఎంతో సహా ముగ్గురు మంత్రులు**







ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:

దున్నేవాడికి భూమి ఈ నినాదం ఈ ప్రాంతంలో ఒకప్పుడు చాలా మంది భూస్వాముల వెన్నులో వణుకు పుట్టించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు తాజాగా రైతు భరోసా విషయంలో పండించే రైతుకే పంటసాయం అనే సరికొత్త నినాదం తెరపైకి వచ్చింది. రైతు భరోసాపై రైతులు,ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ ఈనెల 10 నుంచి 23వ తేది వరకు రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాలో జరగనుంది. ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించిన వర్క్‌షాప్ నిర్వహణకు మొట్ట మొదటిగా ఉమ్మడి ఖమ్మంజిల్లా నుంచి శ్రీకారం చుట్టనున్నారు. రైతు భరోసా పథకం కింద రైతులకు చేసే సాయం పంట సాయం ఎలా చేయాలి ? ఎవరికి ఇవ్వాలి అనే అంశంపై ప్రజలనుంచి ప్రభుత్వం విస్తృతంగా అభిప్రాయాలను సేకరించింది. ఇందులో పంట పండించే వాడికే సాయం అందించాలని కొత్త నినాదం వినిపిస్తోంది. నిజంగా పంట పండించే వాడికి పంటసాయం అనేది స్థూలంగా చూసినప్పుడు ఇదే సరైన న్యాయం అనిపిస్తుంది అయితే

# డిఈవో కార్యాలయం సాక్షిగా ఫోర్జరి సంతకాలు

**రూ.26లక్షలు స్వాహా చేసిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగి**

**పోలీసులకు ఫిర్యాదు చేసిన డిఈవో సోమశేఖరశర్మ**

ఖమ్మం, జులై 9, ప్రభాతవార్త:

ఖమ్మం డిఈవో కార్యాలయం సాక్షిగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఫోర్జరి సంతకాలు చేసి రూ.26లక్షలు స్వాహా చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. జిల్లా కలెక్టరేట్‌లోని డిఈవో కార్యాలయంలో సర్వశిక్ష అభియాన్ విభాగంలో రామకృష్ణ అనే అవుట్ సోర్సింగ్ ఉద్యోగి గత కొంత కాలంగా ఫోర్జరి సంతకాలు

2లో..

# సాగుభూమి వివాదంలో గిరిజన రైతు ఆత్మహత్యాయత్నం

2వ పేజీలో...



**భూమి నాదంటే నాదంటూ పరస్పర ఆరోపణలు**

**కానిస్టేబుల్, రైతుకు మధ్య ఘర్షణలు**

**రజబ్‌అలీ నగర్‌లో ఉద్రిక్త పరిస్థితి**

# పండించే రైతుకే పంట సాయం...!

**(మొదటి పేజీ తరువాయి..)**

మరికొంత మంది పంట పండించటం చేతకాక తమ పోలాలను కౌలుకు ఇచ్చుకున్న రైతుల సంగతేంటి అనేది ఇప్పుడు చాలా మంది రైతులను వేదిస్తున్న ప్రశ్న. ఎన్ని ఎకరాలు ఉన్న రైతుకు రైతు భరోసా ఇవ్వాలి పంట పండించే రైతుకే ఇవ్వాలా భూమి కౌలుకు ఇచ్చుకున్న రైతుకు కూడా ఇవ్వాలా ఒక వేళ భూమి కౌలుకు ఇచ్చుకున్న రైతుకు రైతు భరోసా ఇస్తే ఆభూమిలో పంట పండించిన నష్టపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నా కౌలు రైతుకు పంటసాయం ఇవ్వకుంటే అన్యాయం కాదా మరి ఇటు రైతుకు అటు కౌలు రైతుకు పంట సాయం ఇవ్వడం ఎలా సాధ్యం... ఈ మొత్తం అంశాలపై రైతుల నుంచే సమగ్రమైన అభిప్రాయసేకరణ చేసేందుకు రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చైర్మన్‌గా ఏర్పడి రైతు భరోసా మంత్రి ఉపవర్గ ఉప సంఘం దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా రైతుల నుంచి ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ చేస్తోంది. అందులో భాగంగానే ఈ నెల 10వ తేది అంటే నేడు ఖమ్మంలో ఇదే అంశంపై వర్క్‌షాప్ నిర్వహించేందుకు రైతు భరోసా ఉప సంఘం అధ్యక్షులు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో సహా మంత్రులు వర్క్‌షాప్ నిర్వహించి రైతు భరోసాపై నూతన మార్గదర్శకాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వానికి సూచనలు చేయనున్నారు. దీంతో పాటు రాష్ట్రంలోని రైతాంగానికి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15లోపు రైతులకు సంబంధించిన రెండు లక్షల రూపాయల రుణాలను మాఫీ చేసే విషయంలో కూడా ఈ వర్క్‌షాప్‌లో రైతాంగానికి తీపి కబురు చెప్పనున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మాదిరిగా రైతుబంధు కింద భూస్వాములకు కూడా పంటసాయం ఇచ్చే సాంప్రదాయానికి చెక్ పెట్టనుంది. గతంలో వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు కూడా ప్రజల సొమ్మును రైతుబంధు రూపంలో ప్రభుత్వం దోచిపెట్టిందని తీవ్ర విమర్శలు ఉన్నాయి. అదే విధంగా పంటలకు పనికిరాని భూములకు ధరణిలో వ్యవసాయభూమిగా చూపించుకొని కొందరు రియల్ ఎస్టేట్ ఆసాములకు కూడా రైతుబంధు అందింది. అయితే గత ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున ప్రజాధనాన్ని భూస్వాములకు అందించినప్పటికి భూమిని నమ్ముకొని వ్యవసాయం చేసి అప్పులు పాలై ఆత్మహత్యలు చేసుకునే కౌలు రైతును మాత్రం అసలు రైతుగానే గుర్తించలేదు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారం రైతుభరోసా పథకం కింద కౌలు రైతులకు కూడా పంట సాయం చేసేందుకు సిద్దమవుతోంది. ఈ విషయంలోనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కొందరు అడిగిన ప్రశ్నలకు సమాదానం చెబుతూ కౌలుకు ఇచ్చే రైతు, కౌలుకు తీసుకునే రైతు పంటసాయం విషయంలో ముందే మాట్లాడుకోవాలని పంట ఎవరు పండిస్తారు సహాయం వారే పొందుతారని ఒక సంకేతాన్ని వారికి ఇచ్చారు. అంటే పండించే వాడికే పంట సాయం అనే గొప్ప నినాదం రైతు భరోసా పథకం విషయంలో ముందుకు వస్తున్నట్లు రైతాంగంలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. అయితే ప్రభుత్వం ఎటువంటి మార్గదర్శకాలను రూపొందిస్తుందో ఏ స్థాయి రైతుకుసాయం ఇస్తుందో ఎవరిని ఎలా ఆదుకుంటుందో ఈ ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత స్పష్టంగా తెలియజేసే అవకాశం ఉంది.

**– తొమ్మిది రోజుల పాటు సాగనున్న అభిప్రాయ సేకరణ –**

రైతు భరోసా పథకం మార్గదర్శకాలు రూపొందించేందుకు వీలుగా అభిప్రాయ సేకరణకు వర్క్‌షాపులు ఈ విధంగా జరగనున్నాయి. మొట్ట మొదటి వర్క్‌షాపు ఈనెల 10వ తేదిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిర్వహిస్తుండగా, 11వ తేదిన అదిలాబాద్, 12వ తేదిన మహబూబ్‌నగర్, 13వ తేదిన వరంగల్, 16వ తేదిన సంగారెడ్డి, మెదక్ 18వ తేదిన నిజామాబాద్, 19వ తేదిన కరీంనగర్, 22వ తేదిన నల్గొండ, 23వ తేదిన రంగారెడ్డి ఉమ్మడి జిల్లాలో ఈ కార్యక్రమాలు జరగనున్నాయి. రైతులు ప్రజల నుండి విస్తృతంగా అభిప్రాయాలను సేకరించి సమగ్ర అధ్యాయనం తర్వాత మార్గదర్శకాలు రూపొందించి రైతులకు సరైన మేలు జరిగే విధంగా ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద నిధులు విడుదల చేయనుంది.

# డిఈవో కార్యాలయం సాక్షిగా పోర్జరి సంతకాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

చేస్తూ పాఠశాలల అభివృద్ధికి కేటాయించిన నిధులను పక్కదారి పట్టించి తన ఖాతాలోకి మళ్లించుకున్నారు. అర్బన్ తహాశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న కెనరా బ్యాంక్‌లో డిఈవో, ఇతర అధికారుల సంతకాలను పోర్జరీ చేసి ఖాతాను ఓపెన్ చేశారు. పాఠశాలల హెచ్ఎం అదే విధంగా స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటి సంతకాలను సైతం ఫోర్జరి చేసి ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను ఈ ఖాతాలోకి మళ్లించారు. గత పద్నాలుగు సంవత్సరాలుగా ఇదే కార్యాలయంలో పనిచేస్తున్న అనుభవం ఉండటంతో బ్యాంకులో తన పలుకుబడిని ఉపయోగించి బ్యాంక్ సిబ్బంది సహాయ సహాకారాలతో దాదాపు 26లక్షల నిధులు స్వాహ చేసినట్లు డిఈవో సోమశేఖర శర్మ గుర్తించారు. పాఠశాలల అభివృద్ధి కోసం నిధులు కేటాయించినప్పటికి ఆయా పాఠశాలల అభివృద్ధి పనులు జరగకపోవడం కేటాయించిన నిధులు ఇంకా పాఠశాలలకు బదలాయింపు జరగకపోవడంపై పాఠశాలల హెచ్ఎం ఎస్ఎంసి సభ్యులు డిఈవో కార్యాలయానికి వచ్చి విచారించారు. దీంతో తేరుకున్న డిఈవో సోమశేఖర శర్మ వెంటనే స్పందించి సంబంధిత సెక్షన్‌ను పర్యవేక్షిస్తున్న రామకృష్ణను పిలిచి వివరాలు అడిగారు. దీంతో జరిగిన వ్యవహారం మొత్తం రామకృష్ణ వెల్లడించారు. ఇంకా ఏ మేరకు నిధులు స్వాహా అయ్యాయో క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు సంబంధిత బ్యాంక్ అధికారులను సంప్రదించారు. పోర్జరి సంతకాలతో నిధులు స్వాహ చేసినట్లు గుర్తించారు. దీంతో డిఈవో సోమశేఖర శర్మ త్రిటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం రామకృష్ణ ఆనారోగ్య సమస్యతో హైద్రాబాద్‌లో చికిత్స పొందుతున్నట్లు తెలుస్తోంది.

# సీతారామ ప్రాజెక్టు పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష

## భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

## అధికారులకు ఆదేశాలు

**ఖమ్మం, జులై 9, ప్రభాతవార్త:**





సీతారామ ప్రాజెక్టు స్టేజ్ 2 పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మంగళవారం క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీ క్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు, ఎన్ఎస్పీ లింక్ కెనాల్‌కు ఎంజాయ్‌మెంట్ సర్వే పూర్తయి, ఎగ్జిక్యూటివ్ పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. ప్రాజెక్టు పూర్తికి మిగిలిన భూసేకరణ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇంకనూ భూసేకరణ చేయాల్సిన రైతులతో సంధి చర్చలు జరపాలన్నారు. కాల్వ ఏర్పాటుతో రైతుల భూముల విలువ పెరుగుతుందని అవగాహన కల్పించాలన్నారు. 75శాతం కంటే ఎక్కువ భూమిని కోల్పోతున్న రైతులు, సాగుకు మిగులు భూమి అక్కరకు రాకపోతే అట్టి భూమిని సేకరణ చేయాలన్నారు. భూసేకరణలో భూములతో పాటు, నిర్మాణాలు, పైప్‌లైన్‌లు, షెడ్లు, చెట్లు, తదితర అన్నింటి విలువ చూపాలన్నారు. భూములు ఇచ్చిన రైతులకు గిరివికాసం తదితర ప్రభుత్వ పథకాల్లో ప్రాదాన్యత నివ్వనున్నట్లు ఆయన అన్నారు. కాల్వ నిర్మాణంలో వున్న గ్యాస్‌పైప్‌లైన్ దగ్గర కాల్వ ఏర్పాటుకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సంబంధిత గ్యాస్ కంపెనీ ఇంజనీర్ల సహాకారం తీసుకొని, బాక్స్, టన్నెల్ నిర్మాణం చేయాలన్నారు. పనుల్లో వేగం పెంచి, నిర్ణీత సమయంలోగా ప్రాజెక్టు పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో ఎస్టీసి ఎం.రాజేశ్వరి, ఇరిగేషన్ ఇఇ అర్జున్, జిల్లా ఉద్యానవన అధికారి వెంకటరమణ, కలెక్టరేట్ భూసేకరణ సూపరింటెండెంట్ మీనన్, ఏన్కూరు తహాశీల్దార్ శేషగిరిరావు, ఉద్యానవన అధికారి వేణు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన రైతు ఆత్మహత్యాయత్నం

**రఘునాథపాలెం, జులై 9, ప్రభాతవార్త:**

మారుమూల గిరిజన ప్రాంతంలో పోడుసాగు భూమి సాగు చేసుకుంటున్న ఓ గిరిజన రైతుకు కానిస్టేబుల్‌కు మధ్య చోటు చేసుకున్న ఘర్షణ వాతావరణంలో తనపై దౌర్జన్యం చేస్తున్నారనే మనస్థాపం చెంది పురుగులు మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం రజబ్‌అలీ గ్రామానికి చెందిన బోడ ప్రసాద్, ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు గ్రామస్థులు కథనం ప్రకారం ప్రసాద్, లలిత దంపతులకు సుమారు 15ఎకరాల భూమిని 15ఏళ్లుగా పోడును సాగుచేసుకుంటూ జీవనం గడుపుతున్నారు. ఈ భూమికి సర్వహక్కులు తనకే ఉన్నాయని, మధ్యలో కానిస్టేబుల్ జోక్యం చేసుకొని దౌర్జన్యం చేయడంతో పలుమార్లు అటవీశాఖ పోలీస్ దృష్టికి తీసుకువెళ్లిన న్యాయం జరగలేదని బాదిత కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఈ ఏడాది ఓ కానిస్టేబుల్ సదరు భూమికి సంబంధించిన తనకు పట్టా వచ్చిందని ప్రసాద్ కుటుంబపై దౌర్జన్యానికి పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ కానిస్టేబుల్ రజబ్‌అలీనగర్ గ్రామానికి చెందిన వ్యక్తి కాగానే అతనికి పోడు సాగు పట్టా ఎలా వచ్చిందని కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆరాతీశారు. ఈ విషయంలో తనకు అన్యాయం జరుగుతుందని భావించిన రైతు ప్రసాద్ తనపైనే దౌర్జన్యం చేశారని తీవ్ర మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో దారిన వెళ్లే కొందరు గుర్తించి పొలం వద్ద మందు తాగి ఆపస్మారక స్థితిలో ఉన్న ప్రసాద్‌ను హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఈ సంఘటనపై రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌ను పలుసార్లు





తన భూమిని కానిస్టేబుల్ ఎలాగైనా చేజిక్కించుకోవాలనే చేస్తున్న ప్రయత్నాన్ని అడ్డుకోవాలని ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోలేదని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. తన భర్త ఆత్మహత్య చేసుకోవడానికి ప్రేరిపించిన వారిపై చట్టరీత్యా విచారణ జరిపి తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితుడు భార్య బోడ లలిత పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. ఇది ఇలా ఉండగా రజబ్‌అలీ నగర్‌లో, సమీపంలోని పోడుసాగు చేసుకుంటున్న భూమి వద్ద ఉదృత్త పరిస్దితులు చోటు చేసుకున్నాయి. ఖమ్మం నుండి కొంతమందిని సదరు కానిస్టేబుల్ కావాలని తీసుకొచ్చి తమ పోలంలో రౌడియిజానికి పాల్పడిన తీరుపై బాధిత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ సంఘటనపై తాము ఉన్నతాధికారులను కలిసి న్యాయం చేయమని ఆశ్రయించనున్నట్లు ఫిర్యాదుదారు బోడ రవి తెలిపారు. కాగా ఈ విషయం రఘునాథపాలెం సిఐ తుమ్మలపల్లి శ్రీహరి మాట్లాడుతూ రజబ్‌అలీ నగర్ రైతు ఆత్మహత్యయత్నం ఘటనపై అటవీ హక్కుల



చట్టం ప్రకారం వారికి సంబంధించినదని ఒక వేళ రైతు ప్రసాద్‌కు అన్యాయం జరిగితే లిఖిత పూర్వకంగా తమకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో సంఘటన స్థలంలో దౌర్జన్యానికి పాల్పడిన ఆధారాలు లభిస్తే విచారణ చేపడతామని పేర్కొన్నారు. దీనికి స్పందించిన పోలీసులు ఆత్మహత్యయత్నం సమాచారం మేరకు ఇక కేసు నమోదు చేయలేదని తెలిపారు.

# ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన ముఠా అరెస్టు

కొత్తగూడెం క్రైం, జూలై 9 - ప్రభాతవార్త: ఉద్యోగాల పేరుతో అమాయక నిరుద్యోగులను మోసం చేస్తూ మోసం చేస్తున్న ముఠాను అరెస్టు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. గత సంవత్సరం మే నెలలో బాధితుల ఫిర్యాదు మేరకు చుంచుపల్లి పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తునత చేపట్టడం జరిగిందని, 60 మంది అమాయకులైన నిరుద్యోగుల నుంచి దాసు హరికిషన్, గుండా వినోద్ కుమార్, ఉపేంద్రా నాయుడు, ఈరోజు అరెస్టు అయిన నిందితురాలు దాసు హారికతో పాటు కొంత మందికి కలిసి 2018 సంవత్సరం నుంచి సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ క్లర్స్ డిపెండెంట్ జాబ్స్, గ్రూప్2లో ఆఫ్టోస్, ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు చేపిస్తామని మాయమాటలు



చెప్పి మోసాలకు పాల్పడ్డారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి మోసాలకు పాల్పడానడరు. ఉద్యోగాలు ఇప్పిసానతమని మాయమాటలు చెప్పి నిరుద్యోగుల వదనద నుంచి డబ్బులు వసూలు చేసిన ఈ నింధితులపై జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. సుమారు రూ.4,08, 00,000 వసూలు చేసినట్లు తేలింది. ఈ కేసుకు సంబంధించి మొత్తం 13 మంది నింధితులను గుర్తించి ఇప్పటి వరకు పదిమందిని అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. ఈ కేసులో అరెస్టు అయిన నింధితుల వద్ద నుంచి ఇప్పటి వరకు రూ.1,47,14,000 నగదుతో పాటు నాలుగు తులాల బంగారు ఆభరణాలు ఒక రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఆ చీటింగ్ చేసి సంపాదించిన డబ్బుల ద్వారా నింధితులు కొనుగోలు చేసిన సుమారు 92.5 తులాల బంగారు ఆభరణాలను బ్యాంకులో తాకట్టు పెట్టి లోన్ తీసుకున్నట్లు నింధితులు తెలిపారు. వాటిని కూడా వీలైనంత త్వరగా చట్ట ప్రకారం స్వాధీన పర్చుకోవడం జరుగుతుందని, ఇంకా ఈ కేసులో పరారీలో ఉన్న ముగ్గురు నింధితులు రుహత్ బేగ్, ఉపేందర్ నాయుడు, రవిరాజ్‌లను కూడా త్వరలోనే పట్టుకోవడం జరుగుతుందని అన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా వ్యవహరించిన డీఎస్పీ రెహామాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై ప్రవీన్‌తో పాటు సిబ్బందిని అభినందించారు.

# భూమి కబ్జాకోసమే ఆత్మహత్యాయత్నం నాటకం

## బానోతు లీలాబాయి ఆరోపణ

ఖమ్మం, జులై 9, ప్రభాతవార్త: తన కూతురు లావణ్యకు చెందిన వ్యవసాయభూమి కబ్జాచేసేందుకే కౌలుకు తీసుకున్న వ్యక్తి ఆత్మహత్యయత్నంతో నాటకాలు ఆడుతున్నారని లావణ్య తల్లి బానోతు లీలాబాయి ఆరోపించారు. మంగళవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రఘునాథపాలెం మండలం రజబ్‌అలీ నగర్ గ్రామంలో తనకు 7ఎకరాల బభూమి ఉండగా దానిని పసుపు కుంకుమ కింద తన కూతురు లావణ్యకు ఇవ్వగా ఆమె వ్యవసాయం చేసుకుంటూ గత సంవత్సరం



ప్రసాద్‌కు కౌలుకు ఇవ్వడం జరిగిందన్నారు. కాగా భూమిని కబ్జాచేసేందుకు సోమవారం నాడు ప్రసాద్ పురుగు మందు సేవించి ఆత్మహత్యయత్నానికి దిగాడని ఆరోపించారు. తమను భయభ్రాంతులను గురిచేసి తమ భూమిని తామే వదులుకునేలా ఆత్మహత్యయత్నం నాటకానికి తెరలేపడాని విమర్శించారు. కొందరి వ్యక్తుల అండదండలతో రెచ్చిపోయిన ప్రసాద్‌కు ఈ సంవత్సరం కౌలుకు భూమి ఇవ్వకపోవడంతో మరింత పగ పెంచుకొని తమ మీద తీవ్రమైన ఒత్తిడి తీసుకునే క్రమంలో ఈ నాటకం చేశాడని ఆరోపించారు. తమ భూమిలో ప్రవేశించి పెన్సింగ్ రాళ్లను పీకేశారని ఈ విషయంపై రఘునాథపాలెం పిఎస్‌లో కేసు పెట్టగా ఎఫ్ఐఆర్ అయిందని ఆ తర్వాత ఒక రోజు రాత్రి దొంగతనంగా తమ భూమిని ట్రాక్టర్ల ద్వారా చదునుచేసి, విత్తనాలు నాటిన విషయంపై కూడా మరో ఎఫ్ఐఆర్ కూడా వారిపై నమోదయిందని అన్నారు. ఈ సమావేశంలో బానోతు కోటేష్‌నాయక్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ డిమాండ్

ఖమ్మం, జులై 9, ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఎస్సీ గల్లా సత్యనారాయణ, మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పిలుపు మేరకు ఖమ్మం జిల్లా ఎస్సీమోర్చా అధ్యక్షులు కోటమర్తి సుదర్శన ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మం బీజేపి కార్యాలయంలో ఎస్సీమోర్చా ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా బిజెపి అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జి ఖమ్మం ఎస్సీ మోర్చా ఇంచార్జి సనే ఉదయ్ ప్రతాప్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పేరుమలపల్లి విజయరాజుపాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో అబద్ధపు హామీలతో అమాయక ప్రజలను రైతులను బడుగు బలహీన వర్గాల ప్రజలను లేనిపోని ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడిచినా ఇంతవరకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో ఉన్న ఎస్సీ,హాస్టళ్లను పట్టించుకోకుండా సరైన వసతులు కల్పించకుండా పరిపాలన చేస్తున్నారని ఎస్సీలకు రావాల్సిన సంక్షేమ పథకాలను ఎస్సీ కార్పొరేషన్ నిదులను



పేదలకు ఇండ్లను ఏర్పర్చకుండా గారెడి మాయలు చేస్తున్నారని విమర్శించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల్ని అందకారంలోకి నెట్టిందని వారి మాయమాటలతో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతమల్ల వీరస్వామి, ప్రతాప్,దేవరకొండ కోటేశ్వరరావు, కందుల శ్రీకృష్ణ, సికిందర్, వెంకటేశ్వర్లు, తగరం శ్రీనివాస్, సంజీవరావు, మధు,వీరబాబు, జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలకు ఆత్మీయ సన్మానం

## ప్రైవేట్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో అభినందనలు

ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త: రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత,జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఖమ్మం జిల్లా ప్రైవేట్ విద్యా సంస్థల తరుపున ఆత్మీయ అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం ఖమ్మం నగరంలోని జిఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో



జరిగిన ఆత్మీయ అభినందన కార్యక్రమంలో జిల్లా ప్రైవేట్ స్కూల్స్, జూనియర్, కాలేజీలు, డిగ్రీ కాలేజీలు డిహెడ్, ఇంజనీరింగ్ కళాశాలల కరస్పాండెంట్లు మేనేజ్‌మెంట్ నిర్వహకులు పాల్గొని మంత్రి తుమ్మలకు శాలువా కప్పి పూలదండలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా సమగ్రాభివృద్ధి కోసం తను చేస్తున్న యజ్ఞంలో



ప్రజలు భాగస్వాములు కావాలని అందులో భాగంగా మీ వంతుగా విద్యాప్రమాణాలను పాటిస్తూ ప్రజలకు మీ వంతు సేవను అందించాలని కోరారు. ఖమ్మం విద్యాహబ్‌గా పేరొందిందని అదే ఒరవడిని మరింతగా కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ విద్యా సంస్థల నిర్వహకులు శేషగిరి, మువ్వా శ్రీనివాస్, వీరారెడ్డి, బత్తుల సోమయ్య, గోపి, లక్ష్మణ్, రవి, రమణ, రామచంద్రరావు, పార్వతిరెడ్డి, నవీన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కాంక్రీట్ లారీ ఢీకొని వ్యక్తి మృతి

బోనకల్, జులై 09, ప్రభాతవార్త: మండల పరిధిలోని రావినూతల గ్రామంలో అజాక్స్ కాంక్రీట్ లారీ బైక్‌ను ఢీకొట్టడంతో రావినూతల గ్రామ మాజీ ఉపసర్పంచ్ బోయినపల్లి కొండలు (53) మృతి చెందారు. మంగళవారం ఉదయం పొలం నుంచి





తిరిగి వస్తున్న క్రమంలో రావినూతల సబ్‌స్టేషన్ సమీపంలో అజాక్స్ కాంక్రీట్ లారీ బైక్‌పై వస్తున్న బోయినపల్లి కొండలును బలంగా ఢీకొట్టింది. దీంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. అజాక్స్ డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చర్చించుకుంటున్నారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు. ప్రమాద ఘటనపై మృతుడి కుమార్తె పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ప్రమాదానికి కారణమైన డ్రైవర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మృదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన తండ్రి

### - మైనర్‌బాలికను గర్భవతిని చేసిన వ్యక్తిపై కేసు నమోదు

చండ్రుగొండ, జూలై 9 - ప్రభాతవార్త: తన బిడ్డకు మాయమాటలు చెప్పి లొంగదీసుకొని గర్భవతిని చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని, తమకు న్యాయం చేయాలని, తన బిడ్డ జీవితాన్ని కాపాడాలని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మండల కేంద్రానికి చెందిన ఓ వ్యక్తి తన బిడ్డకు కడుపులో నొప్పి వస్తుందని చెప్పగా కొత్తగూడెంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకొని వెళ్లామని, డాక్టర్ చూసి పరీక్షించి తన బిడ్డ గర్భవతి అని నిర్ధారించారు. ఈ విషయంపై తన కుమార్తెను విచారించగా అదే గ్రామినిక చెందిన తన స్నేహితురాలు కంపసాటి నాగశ్రీ అన్న కంపసాటి రవి తనను ప్రేమించమని వేదించేవాడని, పెండ్లి చేసుకుంటానని చెప్పేవాడు. నాకు ఇష్టం లేదు, మా కుటుంబ పరిస్థితి బాగా లేదని చెప్పినా వినిపించుకోలేదు, మే 1వ తేదీన మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సేమయంలో ఒంటరిగా ఉన్న తన బిడ్డకు మాయమాటలు చెప్పి నాగశ్రీ, రవిలు ఇంట్లోకి వచ్చి మాటల్లో కలిపి నాగశ్రీ బయటికి వచ్చి తలుపు గడియ పెట్టగా రవి తన బిడ్డను బలవంతం చేసి లొంగదీసుకున్నాడని తెలిపింది. ఈ విషయంపై తన కుమార్తె గర్భవతి అయిందని, తన బిడ్డకు న్యాయం చేయాలని రవి తల్లిదండ్రులు శ్రీను, పద్మలకు తెలపగా వారు మీకు కావాల్సినంత డబ్బు ఇస్తామని, లేకపోతే మీరు ఏం చేసుకుంటారో ఏసుకోండని చెప్తున్నారని, తన బిడ్డకు న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించాడు. ఈ విషయంపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని చంద్రుగొండ ఎస్సై మాచినేని రవి తెలిపారు.

## రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

మండలంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నల్లమోతు రఘుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం తహసీల్దార్ సంధ్యారాణికి వినతి పత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ.. ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రస్తుతం మర్చిపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. వనయవసాయ సీజన్ ప్రారంభమైనా రైతు భరోసా ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు.




# మనోహరంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని



భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించి పోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## ఎస్పీఎఫ్ హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన శ్రీనుకు సత్కారం

**-సత్కరించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాణంలో ఎస్పీఎఫ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గుంజా శ్రీనివాస్ ఇటీవల హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందడం పట్ల స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు మంగళవారం తన నివాసంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపారు. విధులు నిబద్ధతతో నిర్వర్తించి మరెన్నో పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు.

## ప్రధాన రహదారిపై నేలకొరిగిన భారీ వృక్షం

**-భద్రాచలం - చర్ల రహదారిపై రాకపోకలకు అంతరాయం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం - చర్ల ప్రదాన రహదారి దుమ్ముగూడెం మండలంలోని చిన్నబండిరేవు గ్రామం వద్ద గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు భారీ వృక్షం నేలకొరిగింది. దీంతో ఆ ప్రధాన రహదారిపై రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వెంటనే స్పందించిన గ్రామపంచాయతీ విద్యుత్ శాఖ అధికారులు భారీ వృక్షాన్ని తొలగించారు. సుమారు గంట సేపు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. భారీ వృక్షం నేలకొరిగిన సమయంలో అటువైపుగా వాహనదారులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

## ఉపాధి కల్పించమని ఎమ్మెల్యేకు వినతి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావును దుమ్ముగూడెం మండలం సూరవీడు గ్రామ ప్రజలు ఉపాధి కల్పించమని వినతిపత్రం సమర్పించారు. ఇసుక ర్యాంపులో లారీలపైన పట్టాలు కప్పె పని కల్పించమని కోరుతున్నట్లు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.తెల్లం త్వరిత గతిన ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## పొదెం వీరయ్యకు కార్పొరేషన్ చైర్మన్ నియామకంపై హర్షం

**-స్వీట్లు పంచిపెట్టుకున్న కాంగ్రెస్ కార్యకర్తలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాద్రికొత్తగూడెం జిల్లా డీసీసీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడంపై దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం ప్రకటించి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచుకుని బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ మాట్లాడుతూ .. గత 35 సంవత్సరాలుగా పొదెం వీరయ్య కాంగ్రెస్ పార్టీలో నమ్మకమైన నాయకుడిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు చేశారని, ప్రతిపక్షంలో ఉన్న సమయంలో అదికార పార్టీ డబ్బులు, పదవి ఆశ చూపినా లొంగకుండా పార్టీ కోసం పనిచేశారని అటువంటి నాయకుడికి కాంగ్రెస్ ప్రభుత్వం పదవి అప్పగించడం అభినందనీయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు నాటరాజస్వామి బాలాజీ, కనుబుద్ధి దేవా, కెల్లా శేఖర్, తెల్లం హరికృష్ణ, సందీప్‌రెడ్డి, వీరరాజు, తదితరులు పాల్గొన్నారు.

**-మహిళ కమిటీ ఆధ్వర్యంలో**

మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించడం పట్ల దుమ్ముగూడెం కాంగ్రెస్ పార్టీ మహిళా సంఘం ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. ఆ పార్టీ మహిళా అధ్యక్షురాలు మద్ది కుమారి ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీకు అండగా ఉండి నీతి నిజాయతీకు మారుపేరు అయినా పొదెం వీరయ్యకు ప్రభుత్వం సముచితమైన న్యాయం కల్పించిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాలుడు ఆత్మహత్యయత్నం

**-పట్టణ సీఐ జోక్యంతో విరమణ**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీకు చెందిన 13 సంవత్సరాలు గల బాలుడు శ్యామ్‌కుమార్ తన కుటుంబసభ్యులు మందలించారని మనస్థాపం చెంది దగ్గరలోని డిగ్రీ కళాశాల గోడ ఎక్కి కరెంటు వైర్లు పట్టుకుని చనిపోవడానికి యత్నించాడు. వెంటనే స్థానికులు గుమి కూడి ఎంత చెప్పిన వినకుండా ఆత్మహత్యానికి ప్రయత్నిస్తున్న సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పట్టణ సీ.ఐ వై.సంజీవరావు గమనించి సంఘటన స్థలానికి వెళ్ళి బాలుడికి సర్ధిచెప్పారు. దీంతో బాలుడు ఆత్మహత్య ప్రయత్నాన్ని విరమించుకుని కిందకు దిగగా బాలుడి కుటుంబసభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు.

## భద్రాద్రి రామయ్య సేవలో రాష్ట్ర ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన అధికారులు లింగాల సాయిబాబా, కత్తి శ్రీనివాసరావు, అర్చకస్వాములు దేవస్థాన మర్యాదలతో మేళతాళాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## ఈ నెల 11వ తేదీన ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో వాహనాల వేలంపాటు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :

ఈ నెల 11వ తేదీ ఉదయం 11 గంటల సమయంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయం నందు నాటు సారాయి రవాణా కేసులో పట్టుబడిన వాహనాల వేలంపాట నిర్వహించనున్నట్లు సీఐ రహిమున్నీసాభేగం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఆధార్‌కార్డు, పాన్‌కార్డ్ తీసుకుని వచ్చి వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.

## విజయవంతంగా వారపు సంత వేలంపాట

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ వారపు సంత వేలంపాట విజయవంతంగా మంగళవారం ముగిసిది. బూర్గంపహాడ్ గ్రామ పంచాచతీ కార్యాలయం ఆవరణంలో ఈవో కొమరం సమ్మయ్య అధ్యక్షతన ఎంపీవో సునీల్‌శర్మ ఆధ్వర్యంలో సంత పాటను రూ.1 లక్ష 94వేలకు మండల కేంద్రంలోని గౌతపురం కాలనీకు చెందిన ఎస్కే మీరావలి కైవసం చేసుకున్నారు. ఈ సంవత్సరం కనీస మద్దతు ధర రూ.1 లక్ష 24వేలనుంచి ప్రారంభించారు. అంతకుముందు గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్నషాపింగ్ కాంప్లెక్స్‌లను వేలంపాటను ఖరారు చేయగా డిపాజిట్‌దారులు షాపింగ్ కాంప్లెక్స్‌లను పాడు కోకపోవడంతో షాపింగ్ కాంప్లెక్స్‌ల వేలం పాట వాయిదా పడింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరలా ఎప్పుడునిర్వహిస్తామనేది తరువాత తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామపెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి: సింగరేణి డైరెక్టర్ ఎన్‌వీకే.శ్రీనివాస్



కొత్తగూడెం సింగరేణి, - (ప్రభాతవార్త): రక్షణ (సేఫ్టీ)తో కూడిన ఉత్పత్తి అనే నినాదంతో ప్రమాదాలకు చోటులేని సంస్థగా తీర్చిదిద్దాలని సింగరేణి డైరెక్టర్ పా అండ్ ఆపరేషన్స్ ఎన్‌వీకే.శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కొత్తగూడెంలోని ఇల్లెందు వసతిగృహంలో 'ఉత్పత్తిలో సేఫ్టీ మేనేజ్‌మెంట్ ప్లాన్ ఆవశ్యకత - అమలులో కార్మిక సంఘాల పాత్ర' అనే అంశంపై కార్పొరేట్ విభాగం ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డైరెక్టర్ పా అండ్ ఆపరేషన్స్ మాట్లాడుతు ఉత్పత్తితో పాటు రక్షణకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. రక్షణ సూత్రాలపై సింగరేణి వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. అవగాహన కార్యక్రమాల్లో తెలుసుకున్న విషయాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. కార్మికులు పరస్పరం అవగాహనను పెంచుకొని ప్రమాదాలకు తావులేని సంస్థగా మనం గుర్తింపును సాధించాలన్నారు. సౌత్ సెంట్రల్ జోన్ హైదరాబాద్ డీడీఎంఎస్ (హెచ్‌ఆర్1) సనత్‌కుమార్ మాట్లాడుతు రక్షణ మేనేజ్‌మెంట్ ప్లాన్ లక్ష్యం పని ప్రదేశాల్లో భద్రతా, ఆరోగ్యం, సంక్షేమ విషయాలపై అవగాహనను పెంచడమేనన్నారు. సరైన అవగాహనతోనే ప్రమాదాలను నివారించగల మన్నారు. అనంతరం పవర్‌పాయింట్ విధానంలో రక్షణా మేనేజ్‌మెంట్ ప్రణాళికలపై అవగాహనను కల్పించారు. డీజీఎం (ఎస్‌ఏటీ) గోపాలరాజు పని ప్రదేశాల్లో తీసుకునే రక్షణ చర్యలపై పవర్ పాయింట్ ప్రదర్శనను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎం (సేఫ్టీ) కేజీఎం రీజియన్ కృష్ణగోపాల్ తివారి, ప్రాతినిధ్య సంఘం ప్రధాన కార్యదర్శి సి.త్యాగరాజన్, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరి రమణమూర్తి, కొత్తగూడెం ఏరియా జీఎం షాలెంరాజు, ఇల్లెందు జీఎం జాన్‌ఆనంద్, జీఎం(సెంట్రల్ వర్క్‌షాప్) ఎన్.దామోదర్‌రావు వివిధ శాఖల, గనుల అధికారులు పాల్గొన్నారు.

-జీఎం సేఫ్టీ కె.గురవయ్య ఆధ్వర్యంలో కొత్తగూడెం రీజియన్ కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు ఏరియాల జనరల్ మేనేజర్లు, ఏరియా సేఫ్టీ అధికారులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు, అన్ని గనుల మరియు డిపార్టుమెంట్ల పిట్ కార్యదర్శులు, వర్క్‌మెన్‌లకు ఒకరోజు వర్క్‌షాపును నిర్వహించారు.

# వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలి: సీఎస్



కొత్తగూడెం కలెక్టరేట్, (ప్రభాతవార్త): వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్రంలోని ఉన్నతస్థాయి అధికారులు, వివిధ జిల్లాల కలెక్టర్లతో వనమహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులు, వానాకాలం పంటల సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలల్లో ఏకరూపదుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ, పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగులు సాధారణ బదిలీలు తదితర అంశాలపై సమీక్షను నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో రాహుల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సీఎస్ మాట్లాడుతు వనమహోత్సవంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేలా మొక్కలను నాటే కార్యక్రమాలను వేగవంతం చేయాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. మహిళాశక్తి కార్యక్రమంలో మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా క్యాంటీన్లు, మీసేవా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరితగతిన పూర్తిచేయా లన్నారు. వానా కాలం పంటలసాగుకు రైతులకు అవసరం మైన ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. విత్తనాల లభ్యతను పర్యవేక్షించాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాఖాధికారి భాస్కర్ నాయక్, వ్యవసాయ అధికారిబాబురావు, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు తానాజీ, మణెమ్మ, ఈఈపీఆర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి రూ.3.99 కోట్ల ప్రతిపాదనలు

**- నూతన పాలిటెక్నిక్, నవోదయ, జూనియర్ కాలేజీల ఏర్పాటుకు కృషి**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



కొత్తగూడెం, జూలై 9 - (ప్రభాతవార్త): నియోజకవర్గంలోని పలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కావాల్సిన రూ.3.99 కోట్ల నిధులకు సంబంధించిన నివేదికను ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేశ్వర్లుకు అందించినట్లు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.2.25 కోట్లు, పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కాలేజీకి రూ.84 లక్షలు, లక్ష్మీదేవిపల్లి డిగ్రీ కాలేజీకి రూ.90 లక్షలు ప్రతిపాదనలు అందించినటుల చెప్పారు. ఈ నిధులతో అదనపు గదులు, భవనాల నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు వెచ్చించినట్లు చెప్పారు. త్వరలో ఈ నిధులు మంజూరు చేసేందుకు ప్రిన్సిపల్ సెక్రటరీ హామీ ఇచ్చారన్నారు. అదే విధంగా నియోజకవర్గంలో నవోదయ విద్యాలయం, సుజాతనగర్ మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు హామీ ఇచ్చినట్లు చెప్పారు. అనంతరం రాష్ట్ర ఐటీ శాఖా మంత్రి శ్రీధర్‌బాబును భేటీ అయినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఐటీ హబ్, ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు చేయాలని కోరామని, దీనిపై త్వరలో ఇందుకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభిస్తానతమని చెప్పారన్నారు. ఈ స్థలానికి సంబంధించిన వివరాలు అందించాలని మంత్రి కోరారని అన్నారు. పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిని 50 పడకల నుంచి వంద పడకల ఆస్పత్రిగా మార్చాలని కోరుతూ రాష్ట్ర హెల్త్ సెక్రటరీకి విన్నవించామని అన్నారు. వీపిఇ సానుకూలంగా స్పందించారన్నారు.

# విద్యారంగ సమస్యలు జిల్లా విద్యాధికారికి పట్టవా.?



కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 9 - (ప్రభాతవార్త): జిల్లాలో విద్యారంగ సమస్యలు జిల్లా విద్యాధికారికి పట్టవా , నాలుగు మండలాలకు ఒక్కరే అధికారిని ఎలా కేటాయిస్తారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరభద్రం డిమాండ్ చేశారు. జిల్లాలోని స్థానిక మంచికంటి భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లాలో మూడు, నాలుగు మండలాలు ఒక్కరికే కేటాయిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఇచ్చిన సర్క్యులర్‌లో ఆదేశాలను వారు తీవ్రంగా ఖండించారు. ఒక్కరే అధికారికి మూడు నాలుగు మండలాలు కేటాయించడం ద్వారా మండలాల్లో విద్యా పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు పుస్తకాలు అమ్మకాలపై కనీస పట్టింపు ఉండటం లేదన్నారు. ఒక్కరే మూడు నాలుగు మండలాలు చూడటం ద్వారా ఎంఈవోలకు సమస్యలు విన్నవించినా కనీసం పట్టించుకోవడం లేదని అన్నారు. వెంటనే విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందా నాగకృష్ణ, రాంచరణ్, మందా చరణ్‌లు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక



కొత్తగూడెం, జూలై 9 - (ప్రభాతవార్త): ఏఐకేఎస్ అనుబంధ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నికైంది. ఇటీవల దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామంలో జరిగిన సంఘం ద్వితీయ మహాసభలో ఎన్నికైన 59 మందితో ఏర్పాటైన నూతన కౌన్సిల్ సభ్యులు మంగళవారం సీపీఐ కార్యాలయం శేషగిరి భవన్‌లో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. గౌరవ అధ్యక్షులుగా ఏపూరి బ్రహ్మం, సరెడినడ పుల్లారెడ్డి, అధ్యక్షులుగా చంద్ర నరేంద్రకుమార్, జిల్లా కార్యదర్శిగా ముత్యాల విశ్వనాథం, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా సలిగంటి శ్రీనివాస్, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, తాళ్లూరి పాపారావు, మంగి వీరయ్య, అంద్రు వామనరావు, పరమ ఇమ్మానియేల్, వాడే లక్ష్మీ, సాల్వ రవికుమార్, సపావత్ రవిలను ఎన్నుకున్నారు.

## రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్మానుయేల్



ఆళ్లపల్లి జూలై 09 (ప్రభాతవార్త): మండలకేంద్రంలో సీపీఐ పార్టీ మండల సహ కార్యదర్శిగా ఉన్న పరమ ఇమ్మానుయేల్ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ జిల్లా రెండో మహాసభలో సీపీఐ పార్టీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారని మంగ్లవారం విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు సంఘం ఏఐకేఎస్ జిల్లా రెండో మహాసభలోరైతు సంఘం ఉపాధ్యక్షులుగా ఎన్నుకోవడంతో సీపీఐ జిల్లా కమిటి కార్యదర్శి సాబీర్ పాషా జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య దన్యవాదాలు తెలుపుతున్నాని వారన్నారు. సీపీఐ పార్టీ తరుపున ప్రజలకు కోసం పనిచేస్తాని వారన్నారు.

## ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శిగా చంద్రగిరి



కొత్తగూడెం అర్బన్, జూలై 9 - (ప్రభాతవార్త): జిల్లా ఏఐకేఎస్ కార్యదర్శిగా కామ్రేడ్ చంద్రగిరి శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఇటీవల దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామంలో జరిగిన జిల్లా ద్వితీయ మహాసభలో జిల్లా కార్యదర్శిగా లక్ష్మీదేవిపల్లి మండలం సీపీఐ కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావును ఎన్నుకున్నారు.

## ఒకరోజు వర్క్‌షాప్‌లో పాల్గొన్న ఐఎన్‌టీయూసీ నేతలు

రుద్రంపూర్, జూలై 9 - (ప్రభాతవార్త):



స్థానిక ఇల్లెందు క్లబ్‌లో ఒకరోజు వర్క్‌షాప్ ఎస్ఎంపీపై అవగాహన ఇంప్లిమెంటేషన్ విస్ ఏ విస్ రోల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ శిక్షణలో ఐఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు. డైరెక్టర్ పా శ్రీనివాస్, డీజీఎంఎస్ సనత్‌కుమార్‌లు పాల్గొని పలు విషయాలపై వెల్లడించారు. అదే విధంగా ఏరియా జీఎం శాలెంరాజు, ఇల్లెందు జీఎం జాన్ ఆనంద్, సెంట్రల్ వర్క్‌షాప్ జీఎం దామోదర్‌రావు, రీజియన్ సేఫ్టీ జీఎం కేజీ తివారి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, గోపాలస్వామి, ఐఎన్‌టీసీ జనరల్ సెక్రటరీ త్యాగరాజు, ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, కార్పోరేట్ నుంచి పితాంబరం, ఇల్లెందు నుంచి వెంకటేశ్వర్లు, మణుగూరు నుంచి షాబుద్దీన్ పాల్గొన్నారు.

# రూ.4 కోట్లతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

*- రూ.60 కోట్లతో ఏపీ స్టీల్స్, పట్టినగర్ బైపాస్‌రోడ్డు పనులు ప్రారంభిస్తాం- నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి*

**- నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదు- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**





పాల్వంచ, జూలై 9 - ప్రభాతవార్త: పాల్వంచ పట్టణ జానభాకు అనగునంగా మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోనరి కేసీఆర్ నగర్, అయ్యప్పనగర్, రాజీవ్‌గాంధీ మార్కెట్, కళాభవన్, రాహుల్‌గాంధీనగర్, వెంగళరావు కాలనీల్లో రూ.4 కోట్ల డీఎంఎఫ్‌టీ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్తాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన చేస్తున్నామని అన్నారు. నిర్మాణాలను త్వరితగతిన పూరినత చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అభివృద్ధి పనులు నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని, అధికార యంత్రాంగం నిత్యం పనులను పర్యవేక్షించాలని అన్నారు. అభివృద్ధి పనులు అధికారులతో పాటు ప్రజలు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీలానదర్ వివేక్, ఆర్అండ్‌బీ ఈఈ వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ స్వామి ఆర్అండ్‌బీ డీఈ నాగేశ్వరరావు, పట్టణ ఎస్సై బాణాల రాము, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, ముత్యాల విశ్వనాథం, అడుసుమల్లి సాయిబాబా, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, సుధాకర్, ఎర్రంశెట్టి ముత్తయ్య, నూకల రంగారావు, కొండం వెంకన్న, పగిడిపల్లి మనోహర్, అన్నారపు వెంకటేశ్వర్లు, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, ముత్యాల కిరణ్, వైఎస్ గిరి, రాకేష్, జకరయ్యులు పాల్గొన్నారు.

# మెరుగైన సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకం

## - ఎమ్మెల్యే సమక్షంలో పలువురు చేరికలు





కొత్తగూడెం టౌౕ - ప్రభాతవార్త: మెరుగైన సమాజం నిర్మాణంలో యువత పాత్ర కీలకమైందని, ఆ పాత్రను యువకులు సమర్ధవంతంగా నిర్వహించినప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని ఐదో వార్డు ప్యూన్‌బస్తీకి చెందిన పవన్, రత్నాకర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో 50 మంది యువకులు, అదే విధంగా బాబూక్యాంప్‌కు చెందిన క్రాంతికుమార్, అరుణ, సత్యం, ఇమ్రాన్, నాగిని రమేష్, వికాస్, శేఖర్ నేతృత్వంలో 40 కుటుంబాలు కూనంనేని, సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, దుర్గారాశి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగావారికి కండువాలు కప్పి సాదరంగార ఆహ్వానించారు. యువత అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సీపీఐ అనుబంధ యువజన సంఘం, అనుబంధ ప్రజా సంఘాల్లో బాధ్యత తీసుకొని ప్రజలకు సేవలందించడం ద్వారా ప్రజా సమస్యలపై స్పందించి ఉద్యమాలు నిర్వహించడం ద్వారా పార్టీని మరింత విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, శ్రీను, యంద్ర మహేష్‌లు పాల్గొన్నారు.

## సర్వీస్‌రోడ్డు నిర్మాణం చేపట్టాలి





లక్ష్మీదేవిపల్లి, జూలై 9 - ప్రభాతవార్త: ముర్రేడువాగు రెండవ వంతెన నిర్మాణం వల్ల తామంతా ఇబ్బందులు పడుతున్నామని, తమకు ప్రయాణ సౌకర్యం కోసం సర్వీస్‌రోడ్డును వెంటనే నిర్మించాలని శ్రీనగర్‌కాలనీ, ప్రశాంత్‌నగర్‌కాలనీ వాసులు కలెక్టర్‌ను కలిశారు. వారు పడుతున్నఇబ్బందులను శ్రీనగర్‌కాలనీ మాజీ ఉప సర్పంచ్ రమేష్ ద్వారా కలెక్టర్‌కు తెలియజేశారు. దాసాంజనేయ స్వామి ఆలయం, భజన మందిరం, సాయిబాబా టెంపుల్, పూర్ణ థియేటర్, పరమేశ్వరి థియేటర్, శ్రీచైతన్య టెక్నో స్కూల్‌కి వచ్చే భక్తులు, పిల్లలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని న్యాయం చేయాలని, సర్వీస్ రోడ్డును నిర్మించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గువ్వల శ్రీనివాస్, సయ్యద్ తాజుద్దీన్, బాబా సందీప్, అనగోని మధు, హమీద్, రాందీప్‌లు పాల్గొన్నారు.

## పుస్తకాలు పంపిణీ



లక్ష్మీదేవిపల్లి, జూలై 9 - ప్రభాతవార్త: ప్రగతి వెల్ఫేర్ సొసైటీ హైదరాబాద్ వారి సహకారంతో బూర్గంపాడు గిరిజన బాలికల, బాలుర పాటశాలలో విద్యార్థులకు వితరన చేశారు. మొత్తం 150 మంది విద్యార్థులకు బ్యాగులు, పాఠనయ పుస్తకాలు అందించారు. సంస్థ సభ్యులు డాక్టర్ కపిల్ అర్చన, పాఠశాల హెచ్ఎం పద్మావతి, ఉపాధ్యాయులు పార్వతి, రమేష్, రూప్లా, తాతారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై తహశీల్దార్‌కు వినతి

అశ్వాపురం,జులై09,ప్రభాతవార్త. మండల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం బీజేపీ కిసాన్ మోర్చా మండలకమిటి ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు మహబూబాబాద్ పార్లమెంటు కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపట్ల వహిస్తున్న నిర్లక్ష్య ధోరణిని ఖండిస్తూ కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు ఎటువంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయలు భేషరతుగా మాఫీ చేయాలని సాగుచేస్తున్న ప్రతి ఎకరానికి 15వేలు చెల్లించాలని కౌలు రైతుకు రైతుభరోసా కల్పించాలని వ్యవసాయ కూలీలకు సంవత్స రానికి 12వేలు చెల్లించాలని ప్రధానమంత్రి పంటల బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసినవారిలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాముల ఐలయ్య జిల్లా కార్యవర్గసభ్యులు సురకంటి లింగారెడ్డి మండల ప్రధానకార్యదర్శి సున్నం సారయ్య కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోసుల రాములు మండల ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు కార్యదర్శి కోలా భాస్కర్ పసునూరి సురేష్ రాంరెడ్డి తెల్లం కృష్ణమూర్తి రాజమౌళి ఏనిక పవన్ యాస సురేష్ పాల్గొన్నారు.




## పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## మిషన్ భగీరథ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి: బీజేపీ



పాల్వంచ, జూలై 9 - ప్రభాతవార్త: మిషన్ భగీరథ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచ మున్సిపల్ మేనేజర్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మున్సిపాలిటీలోని 24 వార్డుల్లో గత ప్రభుత్వం ఇంటింటికి తాగునీరు అందించాలనే ఉద్దేశంతో మిషన్ భగీరథ పథకంతో ప్రతీ ఇంటికి పైప్‌లైన్‌వేసే పనిని మిషన్ భగీరథ ద్వారా చేపట్టిందని అన్నారు. ఈ ప్రాజెక్టును దక్కించుకున్న కాంట్రాక్టర్ మిషన్ భగీరథ పైప్‌లైన్ వేసే క్రమంలో సీసీ రోడ్డు తవ్వి పైప్‌లైన్ వేసిన తర్వాత మరలా తవ్విన సీసీ రోడ్డును యధావిధిగా పూడ్చాల్సి ఉంది. కానీ పాల్వంచలోని అన్ని ప్రాంతాల్లో మిషన్ భగీరథ ద్వారా పైప్‌లైన్ వేసే క్రమంలో తవ్విన సీసీరోడ్లు అలానే ఉండిపోయాయని, దీనిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అదే విధంగా పట్టణ ప్రజలకు 24 గంటలు తాగునీరు అందేలా చూడాలని కోరారు. ఈ కార్యకమ్రంలో శ్రీనివాస్‌రెడ్డి, కేసగాని శ్రీనివాస్, బత్తుల వెంకటేశ్వర్లు, మాదారపు లక్ష్మణ్, విజయ్‌లు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా శీతలా పండుగ



జూలూరుపాడు, జూలై 9 - ప్రభాతవార్త: మండలంలో బంజారా సోదరులు మంగళవారం శీతలా పండుగ వేడుకలను ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుపకున్నారు. ఊరు వెలపల దేవత లకు మొక్కులు చెల్లించుకన్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు చల్లగా పండాలని పశువులు బాగుండాలని మొక్కుకున్నారు. ప్రతీ ఏటా నిర్వహించే సంప్రదాయ పండుగ అయిన శీతలా పండుగ వేడుకల్లో సంప్రదాయ నృత్యాలు చేస్తూ పిల్లాపాపలతో కలిసి అందరూ సంబురాలు జరుపుకున్నారు. మండలంలోని సాయిరాం తండా, మాచినేనిపేట, కొమ్ముగూడెం, కరివారిగూడెం, పెద్ద తండా, గుండెపుడి, సూరారం, గురవాగుతండా, తదితర గ్రామాల్లో పండుగ వేడుకలు జరిగాయి.

## పాల్వంచలో టౌన్‌హాల్‌కు శంకుస్థాపన

పాల్వంచ టౌన్, జూలై 9 - ప్రభాతవార్త: ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పాల్వంచ టౌన్ హాల్ నిర్మానానికి మంగళవారం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాల్వంచ కళాకారులు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొండలరావు ఆధ్వర్యంలో కళ్ళాకారులు పాకాలపాటి రోశయ్య చౌదరి, మెగాఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీం, బాషా, గాంధీ, మీరా, పాల్వంచ కళాకారులు, డాక్టర్ బుచ్చయ్య, పట్టణ ప్రముఖులు ఎమ్మెల్యేను అభినందించారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి మరువలేనిదని అన్నారు. శాలువ కప్పి సత్కరించారు.



# సత్తుపల్లిలో వర్షం బీభత్సం

### వరద నీటిలో కొట్టుకుపోయిన 250 ఎకరాల వరి పంట
### లబోదిబో మంటున్న రైతులు



**సత్తుపల్లి, జూలై 9, ప్రభాతవార్త:**
ఆరుగాలం కష్టపడి వేలాదిరూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులకు ఏదో రూపంలో ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతులు ఆ పంటలపై పెట్టుకున్న ఆశలు అడియాశలవుతున్నాయి. సత్తుపల్లి మండలంలో మంగళవారం

మధ్యాహ్నం 1.గంట నుండి సాయంత్రం 4. గంటల వరకు ఎడతెరపిలేకుండా కురిసిన భారీ వర్షం ప్రభావంగా మండల పరిధిలోని పాకలగూడెం ప్రాతంలోని గత వారం పది రోజుల క్రితం వేసిన వరి పంట ఈ వర్షం బీభత్సానికి నీటిటో కొట్టుకుపోవడం జరిగింది. పాకలగూడెం గ్రామానికి చెందిన సన్న, చిన్నకారు రైతులకు చెందిన ఈ వరి పొలాలు దొరికినకాడికి డబ్బులు తీసుకొచ్చి వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేశామని, సాగు చేసిన 10 రోజుల వ్యవధిలోనే ప్రకృతి వర్షం రూపేనా కన్నెర్ర చేయడంతో వరి పంటమీద పెట్టుకున్న ఆశలు రైతాంగానికి నిరాశ కలిగించాయని బాధిత రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఆంధ్రా సరిహద్దు రాష్ట్రాలు గల చింతంపల్లి గ్రామం వైపు నుండి తెలంగాణ ప్రాంతంలోని సత్యనారాయణపురం గ్రామం మీదుగా పాకలగూడెం వైపు చెరువులను తలపించే విధంగా వచ్చి వేసిన దాదాపు వరి పంట నీట కొట్టుకుపోవడం జరిగిందని బాధిత రైతులు లబోదిబోమంటున్నారు. ఈ వర్షం దాదాపు 4 గంటల పాటు ఎడతెరపి లేకుండా కురవడంతో 3 నుండి 4 దుక్కుల మేర వర్షం వరద కురిసిందని, గతంలో ఎప్పుడూ ఇలాంటి వర్షం ఈ ప్రాంతంలో వచ్చిన దాఖలాల్లేవని రైతులు పేర్కొంటున్నారు. ఎకరాకు దుక్కి దున్ని నాటు వేయడానికి కూలీలకు ఎకరాకు దాదాపు 15 వేల రూపాయల మేర ఖర్చుయిందని బాధిత రైతులు కొప్పుల చె న్నకేశ్వరావు, కొప్పుల సాంబశివరావు, తిరుమలశెట్టి కృష్ణారావు, పర్వతనేని వెంకటేశ్వరరావు, రావి నాగేశ్వరరావు, మరిశెట్టి పుల్లారావు తదితర రైతులు వాపోతున్నారు. ఈవర్షం ప్రభావం మూలంగా పాలకగూడెం పరిసర ప్రాంతాలకు చెందిన దాదాపు 250 ఎకరాల్లో 50మంది రైతులకు పైగా వేసిన వరి పంట వర్షం బీభత్సానికి కొట్టుకుపోయిందని, వరి మడులు సైతం కొట్టుకు పోయి మడులు కూడా కొట్టుకు పోయిన బీటలు ఏర్పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ రైతులంతా సన్న,చిన్నకారు రైతులు కావడం మూలంగా తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వేడుకున్నారు.

ఆర్డీవో వివరణ : - పాకలగూడెం పరిసర ప్రాంతాల్లో మంగళవారం కురిసిన వర్షం బీభత్సం మూలంగా దాదాపు 50 మంది రైతులకు చెందిన 250 ఎకరాలకు పైగా వరి పొలం కొట్టుకుపోయిందని కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ దృష్టికి ప్రభాతవ వార్త తీసుకెళ్లగా ఆయన స్పందిస్తూ సంబంధిత అధికారులతో పరిశీలన చేయించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని ఆర్డీవో అన్నారు. వర్షాకాలం ప్రారంభమైన దృష్ట్యా వరదల ప్రభావం వల్ల కానీ ఇళ్లు కూలిపోయినా, ఇళ్లు దెబ్బతిన్నా మరియు నీరు నిలవడం కానీ, దోమల బెడద తదితర విషయాలను తెలియజేయడానికి మున్సిపల్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 9704671081 కు ఫోన్ చేయాలని మున్సిపల్ కమిషనర్ రవి బాబు తెలిపారు.

## రిటర్న్ టికెట్ బుక్ చేసుకున్నవారికి 10శాతం రాయతీ

### ఆర్టీసీ డిఎం రాజ్యలక్ష్మీ

**సత్తుపల్లి, జూలై 9, ప్రభాతవార్త:**
ఆర్టీసీ బస్సులోన ముందస్తుగా రిజర్వేషన్ చేయించుకొని ప్రయాణించే ప్రయాణికులకు రిటర్న్ టికెట్ (తిరుగు ప్రయాణం)కు కూడా రిజర్వేషన్ చేయించుకున్నట్లయితే చార్జీలో 10 శాతం రాయితీ కల్పించడం జరుగుతుందని సత్తుపల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మీ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దూర ప్రాంతాల ప్రయాణికులు ముందస్తు రిజర్వేషన్‌లో భాగంగా తిరుగు ప్రయాణికి కూడా రిజర్వేషన్ చేసుకున్నట్లయితే 10 శాతం రాయితీ పొందడానికి అర్హులని ఆమె తెలిపారు. ఆర్టీసీ ప్రకటించిన ఈ 10 శాతం రాయితీని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు. అలాగే సత్తుపల్లి నుండి విజయవాడ రూట్‌లో డీలక్స్ బస్సులలో ప్రయాణించే ప్రయాణికులు తమ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న తరువాత తమ టికెట్టు వెనుక పేరు, ఫోన్ నెంబర్ రాసి డ్రైవర్ వెనుక భాగంలో న్నటువంటి లక్కీడీప్ బాక్స్‌లో ఆట్టి టికెట్లను వేసినట్లయితే 15 రోజులకు ఒక సారి అం



దులో నుండి ము గ్గు రు మహిళలను ఎంపిక చేసి బహు మతు లు అందజ ేయడం జరుగుతుందని ఆర్టీసీ డిఎం రాజ్యలక్ష్మీ తెలిపారు.

## అంగన్వాడీ కేంద్రంలో సమగ్ర బోధనాభివృద్ధి కలిగి ఉండాలి..

### పిల్లలు మంచి సంభాషణకర్తలుగా చేయాలి...
### మెరుగైన ఆరోగ్యం, శారీరక అభివృద్ధి కలిగి ఉండెందుకు కృషి
### అంగన్వాడీ టీచర్ల శిక్షణలో సీడీపీవో కమలప్రియ వెల్లడి...



**చింతకాని, జూలై 9, ప్రభాతవార్త :**
అంగన్వాడీ కేంద్రాలలో 3 నుంచి 6సంవత్సరాల లోపు పిల్లలకు సమగ్ర బోధనాభివృద్ధి కలిగి ఉండటమే న్యూప్రీస్కూల్ కరిక్యులమ్ లక్ష్యమని ఖమ్మం ప్రాజెక్టు సీడీపీవో చావా కమలప్రియ మంగళవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని లచ్చగూడెం రైతు వేదికలో పూర్వ ప్రాథమిక విద్య కరదీపిక, పూర్వ ప్రాథమిక వచకం, వంటి పలు అంశాలపై అంగన్వాడీ టీచర్లకు 3రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో కమలప్రియ మాట్లాడుతూ.... అంగన్వాడీ కేంద్రాలలో 3 నుండి 6సంవత్సరాల లోపు పిల్లలకు శారీరక అభివృద్ధి మెరుగైన ఆరోగ్యాన్ని కలిగి ఉండే విధంగా జాతీయ విద్య విధానం 2020 ద్వారా దుర్గాభాయి దేశ్ మహిలా సభా సెంట్రల్ స్క్వేర్ ఫౌండేషన్ రిలయన్స్ ఫౌండేషన్, అజీమ్ ప్రేమోజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లలకు సులభమైన కరిక్యూలమ్ పాఠ్యాంశాలను రూపొందించడం జరిగిందన్నారు. అదే విధంగా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 10+2 సంవత్సరాల నుండి 5+3+3+4 సంవత్సరాల విద్యా వ్యవస్థకు భారీ మార్పు చేయటం జరిగిందన్నారు. 3 నుంచి 6సంవత్సరాలు పిల్లలను ఫౌండేషన్ దశలో చేర్చి పిల్లల సమగ్ర బోధన అభివృద్ధితో పాటు చదువు గణితం కోసం పునాదిని సిద్ధం చేయడమే నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ లక్ష్యమన్నారు. 2030 సంవత్సరం వచ్చే లోపు 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలకు ఈసీసీఈ అందించడం జరుగుతుందన్నారు. పిల్లలను నిమగ్నమై నేర్చుకునేలా చేయటం, పరిసరాలలో వారిని వారు అనుసంధానం చేసుకోవడం వంటివి అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సీడీపీవో శివకుమారి, సూపర్‌వైజర్లు విజయలక్ష్మీ, షకీరా, జ్యోతి, పద్మావతి, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## పెండింగ్‌బిల్లులను చెల్లించాలి



**మధిర,జూలై9ప్రభాతవార్త**
తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మండల పరిధిలోని మధ్యాహ్నభోజన కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యాలయం ఎదుట ధర్నాను నిర్వహించారు. సిఐటియు జిల్లా నాయకుడు శీలం నర్సింహారావు, పడికంటిమురళి తదితరులు మాట్లాడుతూ మధ్యాహ్నభోజన కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని, వారికి ఉద్యోగభద్రత కల్పించాలని, వంటసామాగ్రిని యూనిఫాంలను అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేసారు. మహిళాకార్మికులు ధర్నాతో కార్యాలయంలోని ఉద్యోగులు విధులకు వెళ్ళకుండా ఇబ్బందులు పడడంతో, మధిర పట్టణ ఎస్ఐ ఎన్. సంధ్య, సిబ్బందితో కలిసి వారి వద్దకు వచ్చి సమస్యలపై అధికారులకు విన్నవించుకోవాలని నిరసనను విరమించాలని కోరడంతో ధర్నాను విరమించి, ఎంపిడివోకు వినతిపత్రాన్ని అందచేసారు. మధ్యాహ్నభోజన కార్మికుల ప్రతినిధులు, సిఐటియు నాయకులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కు అందచేత



**మధిర,జూలై9ప్రభాతవార్త**
డిప్యూటీ సిఎం మల్లుభట్టివిక్రమార్క ద్వారా మంజూరైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కును మంగళవారం లబ్దిదారురాలు చిలుకూరు గ్రామానికి చెందిన రావిరాలలక్ష్మికి స్థానిక కేశవ్‌భవన్‌లో మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ అందచేసారు.

## 12వార్డులో 'డ్రైడే'



**మధిర,జూలై9ప్రభాతవార్త**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మాజీ మున్సిపల్‌ఛైర్‌పర్సన్ 12వార్డు కౌన్సిలర్ మొండితోకనాగరాణిసుధాకర్ కోరారు. మంగళవారం తన వార్డులో డ్రైడే కార్యక్రమంలో ఆశాకార్యకర్తలు, మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆమె పాల్గొన్నారు.

వార్త



**అమాత్యులారా ఆలకించండి...**
**జిల్లాలో రైతులు టిఎన్‌జివో నేత ఆత్మహత్యయత్నం**
**పడకేసిన అధికార యంత్రాంగం**

# ఉమ్మడి జిల్లాలో..
# గాడితప్పిన పాలన!

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

**ఉమ్మడి జిల్లాలో డిప్యూటీ సీఎంగా మల్లు భట్టి విక్రమార్క సీనియర్ మంత్రిగా పేరున్న తుమ్మల నాగేశ్వరరావు తనకంటూ ఒక సొంత బ్రాండ్ ఇమేజ్ కలిగి ఉన్న వ్యక్తిగా పేరున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముగ్గురు మంత్రులున్నా ప్రజా సమస్యల పరిష్కారంలో అంతగా శ్రద్ధ చూపకపోతున్నారా...? ఎవరి నియోజకవర్గానికి వారే పరిమితమై పోయారా...? ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గానికి తమ సొంత క్యాడర్‌కు కేటాయించిన సమయం జిల్లాలోని మిగతా నియోజకవర్గాలకు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు కేటాయించలేకపోతున్నారా...? ముగ్గురు మంత్రులున్నా జిల్లాలో అధికారులు తమ విధుల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారా...? వారం రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యయత్నం చేసుకోగా ఒకరు మరణించారు. మరొకరు కొనఊపిరితో కొట్టుకుంటున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రధాన పాత్ర పోషించే ఉద్యోగులు ఉమ్మడి ఖమ్మంజిల్లాలో రెండు వర్గాలుగా నిట్టనిలువుగా చీలిపోయారా...? అశ్వారావుపేటలో దళిత సామాజిక వర్గానికి చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్‌ను సిఐ ప్రోత్సాహంతో కింది స్థాయిలో పనిచేసే నలుగురు కానిస్టేబుళ్లు మానసికంగా హింసకు గురిచేసి బలవన్మరణానికి పాల్పడేలా చేశారంటే శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో అర్థం అవుతోంది. ఇలాంటి ప్రశ్నలే ఇప్పుడు ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని సగటు మనిషిని వేదిస్తున్నాయి. చెప్పకోవడానికి ముగ్గురు ధీటైన మంత్రులున్నా ఇంత పెద్ద ఘటనలు ఎందుకు జరుగుతున్నట్లు అనేది ఇప్పుడు ప్రతి ఒక్కరిని తొలుస్తున్న ప్రశ్న. వీటన్నింటి సారాంశమే పాలన పడకేసిందని ఒక్క మాటలో చెప్పొచ్చు.**

**– రాష్ట్రంలో సంచలనం రేకిత్తిస్తున్న వరుస ఘటనలు**

రాజకీయంగా, సామాజికంగా ఎంతో చైతన్యవంతమైన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్నో జాతీయ స్థాయి ఉద్యమాలకు పురుడుపోసుకుంది. అందుకే అక్కడి ప్రజల తీర్పు ప్రతి సార్వత్రిక ఎన్నికల్లోనూ విభిన్నంగా ఉంటుంది. కానీ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో పదికి పదిస్థానాలు కాంగ్రెస్‌కు అనుకూల తీర్పును ఇచ్చారు. తెలంగాణ కోసం ఉద్యమాలు చేసి సాధించిన వ్యక్తిగా పేరున్న కేసిఆర్‌ను పక్కన పెట్టి కాంగ్రెస్‌కు మద్దతిచ్చి గెలిపించారు. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు ఉద్దండుల్లాంటి వ్యక్తులున్నారని మురిసిపోయారు. కానీ ఏడు నెలల్లోనే సరిగ్గా రెండు వందల రోజుల కాలంలోనే అనేక అనూహ్య ఘటనలు చోటు చేసుకోవడం, రాష్ట్రంలోనే సంచలనాత్మకమైన రైతుల ఆత్మహత్యయత్నాలు, ఉద్యోగుల ఆత్మహత్యయత్నాలు జరగడం ముగ్గురు మంత్రులుగా ఉన్న భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఉమ్మడి జిల్లాపై అంతగా పట్టు సాధించలేకపోయారా...? అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడికక్కడ భూ వివాదాలు చోటు చేసుకుంటున్నాయి. కేవలం రెండు రోజుల వ్యవదిలోనే చింతకాని మండలం పొద్దుటూరు గ్రామానికి చెందిన బోజడ్ల ప్రభాకర్ అనే రైతు తన పొలాన్ని పొద్దుటూరుకు చెందిన కాంగ్రెస్ నాయకులు కక్ష కట్టి వ్యవసాయభూమిని ద్వంసం చేసినట్లు స్థానిక తహాశీల్దార్, ఎస్సై, జిల్లా మత్స్యశాఖ



ఆత్మహత్యాయత్నం చేసిన టిఎన్‌జీఓ అధ్యక్షులు అఫ్జల్ హసన్

అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఆ పొలంవైపు కన్నెత్తి చూడలేదన్న ఆవేదనతో పురుగుమందును పెరుగన్నంలా తాగి చనిపోయాడు. ప్రభాకర్ మృతితో ఇద్దరు చిన్న పిల్లలతో పాటు భార్య అతని వృద్ధ తల్లిదండ్రుల పరిస్థితి ఇప్పుడు దిక్కులేని వారయ్యారు. ఒక రైతు కన్నీటితో అధికారులకు మొర పెట్టుకున్నా స్పందించలేదంటే అతను చనిపోయిన తరువాత ఆఘమేఘాల మీద అధికారులు పొలం వద్దకు చేరి సర్వేలు చేస్తున్నారు. రాజకీయ నాయకులు సైతం రైతు మృతి చెందిన తరువాత గానీ అతని ఇంటికి దారి కనిపించలేదు. అంటే ఒక రైతు ఇంతలా మానసికంగా వేదింపులకు గురవుతుంటే అధికారులు కనీసం స్పందించకపోవడం ఎవరి లోపం అని భావించాలి. ఇది జరిగిన మరుసటి రోజునే కారేపల్లి మండలం హోలియా తండాకు చెందిన రైతు పచ్చిబాల భద్రయ్య కూడా తన భూమిని వేరొకరి పేరున రికార్డుల్లో నమోదు చేశారంటూ పోలానికి తెచ్చిన పురుగు మందును తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడు.



ఆత్మహత్యకు పాల్పడి మృతిచెందిన అశ్వారావుపేట ఎస్సై

**– శాంతి భద్రతలను వెక్కిరిస్తున్న అశ్వారావుపేట ఎస్సై మరణం –**

తనపై అధికారిగా ఉన్న సిఐ తన కింద పనిచేసే నలుగురు కానిస్టేబుళ్లు ఒకటై తనను అవమానిస్తూ మానసికంగా హింసకు గురిచేసి చివరికి బలవన్మరణానికి పాల్పడేలా చేశారని వాంగ్మూలం ఇస్తూ దళిత సామాజిక వర్గానికి చెందిన ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ పురుగుమందు తాగి ఎస్సై ఆత్మహత్యచేసుకోవడం ఉమ్మడి జిల్లాలో ముగ్గురు మంత్రులుగా ప్రాతినిధ్యం వహించడాన్ని వెక్కిరిస్తోంది. శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు చిన్న పిల్లలున్నారు. ఇప్పుడు వారికి దిక్కెవరు అని ప్రశ్న ఉదయిస్తోంది. ఒక ఎస్సై మానసికంగా, శారీరకంగా ఎందో దృడమైన మానసిక పరిపక్వతగా ఉండే వ్యక్తి ఇంతలా ఆత్మాభిమానానికి భంగం కలిగించడమే కాకుండా ఆత్మహత్య చేసుకునేలా పరిస్థితులు మారాయంటే ఇది ఎవరి లోపమని భావించాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆదివారం ఉదయం ఎస్సై చనిపోగా అదే రోజుకు ముందు రాత్రి టిఎన్జీవోస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ అఫ్జల్ ఓ యూనియన్ నాయకులు, కొందరు పోలీసు తప్పుడు కేసులతో వేదిస్తున్నారని, జైలుకు పంపడమే కాకుండా ఉద్యోగం నుండి శాశ్వతంగా రిమూవ్ చేయ్యడం, పిడి యాక్టులాంటి కఠినమైన చట్టాలు అమలుచేసే కుట్రలకు పాల్పడుతున్నారని ఇందులో అధికార పార్టీ నేతలకు సమస్య వివరించినా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయిందన్న మనోవేదనతో నిద్రమాత్రలు, బిపి మాత్రలు మింగి ఆత్మహత్యయత్నానికి పాల్పడి ప్రస్తుతం హాస్పిటల్‌లో అపస్మారక స్థితిలో ఉండటం బట్టి ఉద్యోగులు రెండు వర్గాలుగా చీలిపోయారన్న చర్చ జరుగుతోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే ప్రభుత్వ ఉద్యోగులు ఇలా రెండు వర్గాలుగా విడిపోతే పాలన ఎలా ఉంటుందో ముగ్గురు మంత్రులే చెప్పాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**– గోపి, వీరనాగులు మొర వినండి అమాత్యా....**

గోపి వీరనాగులు అనే దళితుడు పాలేరుగా పనిచేసి వచ్చిన డబ్బులతో ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామానికి చెందిన రెవిన్యూ సర్వేనెంబర్69బై7లో 22కుటుంబ వ్యవసాయభూమిని 30ఏండ్ల కిందట కొనుగోలు చేసి అప్పటి నుండే తాను స్వయంగా పొలాన్ని సాగుచేసుకుని భార్య పిల్లలను బతికించుకుంటున్నాడు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన ధరణిలో భాగంగా అక్షరం ముక్క చదువురాని గోపి నాగేశ్వరరావుకు తెలియకుండా పొన్నెకల్ గ్రామానికి చెందిన ఓ రెవిన్యూ చిరుద్యోగి తన పలుకుబడితో గోపి వీరనాగులు ముప్పై ఏండ్ల కిందట కొన్న 22కుంటల భూమిని తన పేరున ధరణిలో నమోదు చేయించుకుని ఎనిమిదేండ్లుగా రైతుబంధు, రుణమాఫీ పొందుతున్నాడు. రెవిన్యూలో పనిచేసే సదరు వ్యక్తి నా పొలం తన పేరున ఎక్కించుకుని ఎన్నిసార్లు కలెక్టర్, డిఆర్ఓ, ఆర్‌డిఓ తదితర అధికారులను కలిసి విన్నవించినా నా పొలం నా పేరున రికార్డుల్లో చేర్చలేదని తనకు ఉన్న ఆస్తి ఇదొక్కటేనని, ఇది పోతే తనకు చావే శరణ్యమని బోరున విలపిస్తున్నాడు. ఇప్పటికి ముగ్గురు కలెక్టర్లను కలిశానని, కలెక్టర్లు మారుతున్నారే కానీ, నా పేరున పొలం ఎక్కించలేదని వాపోతున్నాడు. ఇలాంటి అత్యంత దయనీయమైన భూవివాదాల ఉదాహరణలు కోకొల్లలుగా జిల్లాలో కొట్టొచ్చినట్టు కనిపిస్తున్నాయి ఇలాంటి దుర్మార్గాలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేసి భూ సమస్యలు పరిష్కరించాల్సి ఉంది. కానీ ఆ దిశగా ఇకనైనా అడుగులు వేగంగా పడేలా ముగ్గురు అమాత్యులు తమ అధికార యంత్రాంగాన్ని పరుగులు పెట్టించాల్సి ఉందని ప్రజలు కోరుతున్నారు.

సరిగ్గా ఇలాంటి తాత్సారమే బీఆర్ఎస్ కొంప ముంచిందని ప్రజలు గుర్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వీడియో కాన్ఫరెన్స్**

**ఖమ్మం, జులై 9, ప్రభాత వార్త :**

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు కలెక్టర్‌లు డి.మధుసూదన్ నాయక్, సన్యాసయ్యలతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వన మహోత్సవం, ప్రజాపాలన సహాయ కేంద్రాల నిర్వహణ, మహిళా శక్తి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి పనులు, వానా కాలం పంటల సాగు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాల పంపిణీ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం, ఉద్యోగుల సాధారణ బదిలీలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమం క్రింద నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలును నాటే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలలో పల్లె ప్రకృతి వనాలు, అర్బన్ పార్క్‌లలో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గతంలో నాటిన మొక్కలలో చనిపోయిన మొక్కలను రిప్లేస్ చేయాలని అన్నారు. ఇంటింటికి పంపిణిచేసే మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.



మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, క్యాంటీన్లు, మీసేవా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయు నూతన మీసేవా కేంద్రాలలో వీలైనంత మేర మహిళా సంఘాల సభ్యులచే ఏర్పాటు చేయాలని. ఆసక్తి, అర్హత గల మహిళల గుర్తింపు వారికి శిక్షణ, బ్యాంకు లింకేజ్ రుణం వంటి అంశాలను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని సిఎస్ అన్నారు.

జిల్లాలో ప్రముఖమైన ప్రదేశాలలో మహిళా సంఘాలచే అమ్మ క్యాంటిన్‌లను ఏర్పాటు చేయాలని, మహిళా శక్తి క్రింద ఇతర వినూత్న కార్యక్రమాలను అమలు చేసేందుకు సలహాలు, సూచనలు ఉంటే ప్రభుత్వానికి అందజేయాలని సిఎస్ తెలిపారు. స్వశక్తి మహిళా సంఘాలకు అందించే రుణ లక్ష్యాలను పూర్తి చేయాలని, ఆరుణాలతో మహిళలు స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటు చేసుకునే విధంగా అవసరమైన కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి చివరి దశ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సీఎస్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థికి రెండవ జత ఏక రూప దుస్తులు పాఠ్య పుస్తకాలను పంపిణీ పూర్తి చేయాలని అన్నారు.

వానాకాలం ప్రారంభమై వర్షాలు పడుతున్న నేపథ్యంలో పంటల సాగు పెరుగుతుందని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు. విత్తనాల లభ్యత అంశాన్ని కలెక్టర్ ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని అన్నారు. రైతు భరోసా వర్క్ షాప్‌లను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు క్రాప్ బుకింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.

సీజనల్ వ్యాధుల నియంత్రణకు కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని, డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా కేసుల వ్యాప్తి అరికట్టాలని, స్థానిక సంస్థల అధికారులు పారిశుద్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామాలు పట్టణాలలో రెగ్యులర్‌గా ఫాగింగ్




నిర్వహించాలని, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని అన్నారు.

పెండింగ్ ధరణి దరఖాస్తులను ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియ జిల్లా స్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు నిబంధనలు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వన మహోత్సవం క్రింద జిల్లాలో మొక్కలు నాటుతున్నట్లు నేషనల్ హైవే కెనాల్ బండ్‌ల వద్ద మొక్కలు నాటుటకు కార్యాచరణ చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో కిచెన్ గార్డెన్ల క్రింద జిల్లాలో 50 పాఠశాలలు గుర్తించి మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. వారంలోగా లక్ష్యం మేరకు మొక్కలు నాటడం పూర్తి చేయనున్నట్లు ఆయన అన్నారు. స్వయం సహాయ సంఘాల మహిళలకు పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్‌ల తర్వాత మాల్‌లలతో టై అప్ చేసి ఉపాధి కల్పించనున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను వేగంగా పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో సీజనల్ వ్యాదుల నియంత్రణకు హాట్ స్పాట్‌లు గుర్తించి ముందస్తుగా కట్టడి చేస్తున్నట్లు తెలిపారు. మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు ఆయన అన్నారు. ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతంచేసినట్లు ఆయన అన్నారు. బదిలీలు నిబంధనల మేరకు పారదర్శకంగా చేపట్టి పూర్తి చేస్తామన్నారు.

ఈ సమావేశంలో జెడ్పీ సీఇఓ ఎస్. వినోద్, సిపిఓ శ్రీనివాస్, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా॥ మాలతి, జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి, జిల్లా ఇరిగేషన్ అధికారి వెంకట్రాం, ఈఈపిఆర్ వెంకట్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న 'ఫుట్‌పాత్'

**కొత్తగూడెం టౌన్, జూలై 9 – ప్రభాతవార్త:**

ప్రధాన రహదారిపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు, పాదచారులు రహదారిపైకి రాకుండా వారు నడిచేందుకు వీలుగా నిర్మించిన ఫుట్‌పాత్‌లు ఇప్పుడు కనుమరుగవుతున్నాయి. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో అసలు ఫుట్‌పాత్‌లు ఉన్నాయా అనే అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. వారు కట్టుకున్న బిల్డింగ్‌లు సరిపోనట్లు పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్, వ్యాపార సంస్థలు, షాపుల యజమానులు ఫుట్‌పాత్‌ను సైతం ఆక్రమించుకొని నిర్మాణాలు చేసుకొని దర్జాగా కబ్జా చేసుకొని వ్యాపారాలు చేసుకుంటున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తుంటే పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఏర్పడింది. అదే విధంగా వాహనదారులు తమ వాహనాలు ఎక్కడ నిలపాలో తెలియక రోడ్డుమీదనే ఆపడంతో ట్రాఫిక్ పోలీసులు ఫోటోలు తీసి ఫైన్లు విధిస్తున్నారు. అసలు ఫుట్‌పాత్ అనేది లేకుండా చేయడంతో రోడ్డుపై నుంచి వెళ్లే వాహనదారులు అక్కడ షాపుల ముందు ఉండే వాహనాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యాపారుల చేతిలో ఫుట్‌పాత్‌లు కబ్జాలకు గురవుతున్నా కానీ మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఫుట్‌పాత్ వ్యాపారాలు చేయవద్దని అధికారులు చిరువ్యాపారులను అక్కడ నుంచి గెంటేసి వారికోసం కాంప్లెక్స్‌లు కట్టి ఇస్తామని చెప్పిన అధికారులు బడా వ్యాపారస్తులు ఫుట్‌పాత్‌లు ఆక్రమిస్తుంటే ఏం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

**– ఫుట్‌పాత్ విషయంలో నిర్లక్షనయం ఎందుకు.?**

ప్రతీరోజు వివిధ నిత్యావసర పనుల నిమిత్తం ప్రజలు బయటకు వస్తుంటారు. వీరిలో ఎక్కువ మంది ట్రాఫిక్‌ని దృష్టిలో ఉంచుకొని చాలా మంది నడకదారి వెతుక్కుంటారు. కానీ వారికి చుక్కెదురే అవుతుందనే చెప్పాలి. ప్రస్తుతం కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో ఉన్న ఎంజీరోడ్ పరిస్థితి మరీ దారుణంగా తయారైందని చెప్పాలి. రోడ్డుకి అనుసంధానంగా కాలినడక మార్గాన్ని మున్సిపాలిటీ ఏర్పాటు చేసినా వినియోగంలో మాత్రం ఫలితం శూన్యం. ఎంజీరోడ్‌లో ఉన్న బహుళ అంతస్తులు, ఆస్పత్రులు, మెడికల్ షాపులు, వస్త్ర దుకాణాలు మొదలగు వ్యాపార వర్గాల వారు ఫుట్‌పాత్ ఆక్రమించుకొని నిర్మాణాలు చేరపట్టడం కూడా జరిగిందంటూ పలువురు ఆరోపిస్తున్నారు. పాదచారుల కోసం ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లపై వీధి వ్యాపారుల దుకాణాలు దర్శనమిస్తున్నాయి. ఎటువైపు నుంచి నడక మార్గం లేకపోయేసరికి పాదచారులు రోడ్డు మార్గాన్ని ఎంచుకుంటున్నారు. తద్వారా రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపార వర్గాల చేతిలో ఫుట్‌పాత్ కబ్జాలకు గురవుతున్నాయి. నిబంధనలకు విరుద్దంగా మొబైల్ షాప్, నూడిల్స్ పాయింట్లు, హోటళ్లు, చిరు వ్యాపారులు, పండ్ల వ్యాపారులు, విచ్చలవిడిగా ఫుట్‌పాత్‌లపై వ్యాపారం చేసుకుంటూ ఫుట్‌పాత్‌పై హోర్డింగ్స్ పెడుతూ పూర్తిగా ఆక్రమణ చేస్తూ మున్సిపల్ అధికారుల ఆంక్షలు బేఖాతరు చేస్తున్నారు. గతంలో పలుమార్లు అధికారులు వీరికి నోటీసులు జారీ చేసినా వీరి పందా మారడం లేదంటున్నారు. వీటిని అరికట్టాలంటే మహానగరాల్లో నిర్వహిస్తున్నటువంటి రైట్ టూ వాక్ పేరుతో ఆక్రమణలు తొలగించే విధంగా కొత్తగూడెం ప్రాంతాల్లో కూడా అలాంటి వ్యవస్తను తీసుకురావాలని, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న వ్యాపారులకు గుణపాఠం చెప్పాలని పలువురు చెప్తున్నారు.

**- ఫుట్‌పాత్ విషయంలో నిర్లక్షనయం ఎందుకు.?**
**- ట్రాఫిక్ ఆంక్షలు బేఖాతరు**
**- వ్యాపార వర్గాల చేతిలో ఫుట్‌పాత్ కబ్జాలు**
**- నిబంధనలకు విరుద్దంగా చిరు వ్యాపారులు**
**- రైట్ టూ వాక్ వ్యవస్థను తీసుకోవాలి**
**- నిద్రావస్థలో మున్సిపల్ అధికారులు**



**– కనుమరుగవుతున్న 'ఫుట్‌పాత్'**



నిత్యం రద్దీగా ఉండే కొత్తగూడెం ఎంజీరోడ్‌తో పాటు కొత్తగూడెం – ఖమ్మం ప్రధాన రహదారిలో కొత్తగూడెం పోస్టాఫీస్ నుంచి విద్యానగర్‌కాలనీ బైపాస్‌రోడ్ వరకు ఫుట్‌పాత్ అస్సలు కనపడదు. ఎక్కడ వెతికినా దొరకదు... అసలు ఫుట్ పాత్ అనేది ఒకప్పుడు ఉండేది.. ఇప్పుడు ఇక్కడి నుంచి ఎటెల్లిపోయింది... ఎందుకు కనిపించడం లేదు... అంటూ ప్రజలు అధికారుల తీరును ప్రశ్నిస్తున్నారు. రోడ్డుపై ఒక పక్కన నడిచినా కానీ వెనుక నుంచి ఏ వాహనం వచ్చి ఢీకొడుతుందో తెలియదు... ఫుట్‌పాత్‌పై నడవాలంటే అసలు ఫుట్‌పాత్ కూడా కనపడకుండా వాటిపై షాపుల యజమానులు బోర్డులు, హోర్డింగ్‌లు, తమ షాపుల ముందు డెకరేషన్లు, ఇతర ఐటమ్స్ అన్నింటిని పెట్టుకొని దర్జాగా కబ్జా చేసుకుంటున్నారు. అసలు ఆ ఫుట్‌పాత్ అనే మాటకు కూడా అర్థాన్ని మార్చేశారనే చెప్పక తప్పడం లేదు. ఎందుకంటే కొత్తగూడెంలో ప్రధాన రహదారిలో ఎటువైపు చూసినా కానీ ఫుట్ పాత్ అనేది కనిపించకుండా పోయింది. మున్సిపల్ అధికారులు నిత్యం తిరుగుతున్నా కానీ వారి కంటికి ఫుట్‌పాత్ ఆక్రమణ కనిపించడం లేదా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

**– డైలీ రెంట్ పే చేస్తున్న ఫుట్‌పాత్ వ్యాపారులు...**

ఫుట్‌పాత్‌పై వ్యాపారం చేసుకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులు ప్రతీ రోజే ఏదైతే షాపు ఎదుట వ్యాపారం చేస్తారో ఆ షాపు యజమానికి రోజువారీగా రెంట్ చెల్లిస్తున్నారు. అలా డబ్బులు ఇస్తేనే ఆ ఫుట్‌పాత్‌పై ఉండే స్థలంలో అయినా చిరు వ్యాపారం చేసుకోనిస్తున్నారు. లేకపోతే మా షాపు ముందు మీరు వ్యాపారం చేయొద్దు... వెళ్లండి అంటూ గెంటేస్తున్నట్లు పలువురు చెప్తున్నారు. వారు చేసే వ్యాపారాన్ని బట్టి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఫుట్‌పాత్ ఏదో వాళ్లే కట్టించినట్లు ఫీల్ అవుతూ చిరువ్యాపారుల నుంచి భారీగానే లాక్కుంటున్నట్లు తెలుస్తోంది. రోజుకు వంద రూపాయల చొప్పున చూసుకున్నా కానీ నెలకు రూ.3 వేలు వరకు ఫుట్‌పాత్ కిరాయికి ఇచ్చి వసూలు చేసుకుంటున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఈ విషయం మున్సిపల్ అధికారులకు తెలుసు కానీ వారు నోరు మెదపరు. ఈ విషయంపై మున్సిపల్ అధికారులు దృష్టి సారించి ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించి వాహనదారులకు, పాదచారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని పట్టణ వాసులు, జిల్లా ప్రజలు కోరుతున్నారు.




# రైతు ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే

**రైతుల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుంది**

**పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 9 :* ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వరసగా రైతు ఆత్మహత్యలు, ఆత్మహత్యాయత్నాలు కలిచి వేస్తున్నాయని రైతు ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలే అని పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. పురుగుమందు తాగి రైతులు ప్రాణాలు విడిచారని అన్నారు. ఖమ్మం జిల్లా పొద్దుటూరులో ఒక రైతు, భద్రాద్రి కొత్తగూడెంజిల్లా జానకిపురంలో మరో రైతు పురుగు మందు తాగి చనిపోయారన్నారు. ముదిగొండ, రఘునాథపాలెం రైతులు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని అన్నారు. ఈ అన్ని ఘటనల వెనుక ప్రత్యక్షంగా, పరోక్షంగానో అధికార



కాంగ్రెస్ పార్టీ ప్రమేయం, ఒత్తిడి కనిపిస్తుందన్నారు. ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల ఉసురు తగులుతుందని మండిపడ్డారు. అన్ని రకాలుగా రైతులకు అండగా ఉండి సమస్యలు తీర్చాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకోవడం ఎంతో బాధాకరమన్నారు. రైతులు ఎవరూ ధైర్యం కోల్పోవద్దని బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ రైతులకు అండగా ఉంటారని ఆయన తెలిపారు.

## థాంక్యూ ఎమ్మెల్యే సార్...

**ఎమ్మెల్యే పాయం ఆదేశాలతో స్పందించిన అధికారులు**

**ఆశ్రమ పాఠశాలలో వంటషెడ్డు పూర్తి**

*పినపాక, జులై 09, ప్రభాతవార్త*



స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇటీవల మండలంలో పర్యటించిన సందర్భంగా మండల పరిధిలోని ఐలాపురం ఎల్చిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో వసతి సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్చిరెడ్డిపల్లి కస్తూరిబా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వంట చేసే షెడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న పాయం వెంటనే షెడ్డు నిర్మించాలని ఆదేశించారు. దీంతో స్పందించిన అధికారులు వంట షెడ్డుకు



మరమ్మతులు చేసి ఉపయోగంలోకి తీసుకొచ్చారు. తమ సమస్య పరిష్కరించినందుకు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు 'థాంక్యూ సార్' అంటూ ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గం వ్యాప్తంగా క్షేత్రస్థాయిలో స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధికారులను ఎప్పటికపుడు అప్రమత్తం చేస్తూ ప్రజల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మణుగూరు ఏరియా బీఎంఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులుగా బి.కిషన్

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 9 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా బీఎంఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులుగా బి.కిషన్ ను ఎన్నుకున్నారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీ బీఎంఎస్ కార్యాలయంలో మంగళవారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏరియా బ్రాంచి నూతన ఉపాధ్యక్షులుగా బి.కిషన్, కార్యదర్శిగా నరేష్, కోశాధికారిగా రాంబాబు, జాయింట్ సెక్రటరీగా శివకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా మల్లికార్జున, ఆఫీసు కార్యదర్శిగా శివరావుతో పాటు ఓసీ-4 ఫిట్ సెక్రటరీగా యోగిని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి.మాధవనాయక్, ఎస్‌సీఎంకేఎస్ ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ అండ్ సీపీఆర్ఎంఎస్ఎన్ఈ ట్రస్ట్ బోర్డు సభ్యులు టీఎస్ పవన్‌కుమార్, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ టీపీవీ శివరావులు హాజరయ్యారు. బీఎంఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 9 :** మణుగూరు పట్టణంలోని సింగరేణి ఏరియా ఓల్డ్ స్టోర్స్ వద్ద గల గ్రౌండ్ నందు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరుతూ పట్టణ ప్రముఖులు, పలు రాజకీయ పార్టీల నాయకులు మంగళవారం మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి యాదగిరిగౌడ్, రావులపల్లి రాంమూర్తి, శంకర్‌రావు, రాంబాబు, రమేష్, సామ శ్రీనివాసరెడ్డి, రమేష్, వెంకటేశ్వర్లు, సంతోష్, రాంరెడ్డి పాల్గొన్నారు.

## బాలవెలుగు విద్యార్థులకు నోట్ బుక్‌లు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 9 :*



మండలంలోని సంతోష్‌నగర్‌లో గల బాలవెలుగు పాఠశాలలో విద్యార్థులకు మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్‌లు, నిత్యవసర సరుకులు విద్యార్థులకు అందజేశారు. మణుగూరు జూడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు మెజిస్ట్రేట్ సూరిరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు నోట్ బుక్‌లు అందజేశారు. అనంతరం లయన్స్ సభ్యులు కౌముజు చంద్రమోహన్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రసిడెంట్ సత్యప్రకాష్, సెక్రటరీ మీరాహుస్సేన్, ట్రెజరర్ శ్రీనివాస్, సభ్యులు గాజుల రమేష్‌కుమార్, ముత్తశెట్టి నాగేశ్వరరావు, గాజుల పూర్ణచందర్‌రావు, డాక్టర్ దుస్సా సమ్మయ్య, చింతపల్లి శ్రీరాములు, అడబాల నాగేశ్వరరావు, జాగిరపు చంద్రశేఖర్, తారా ప్రసాద్, కత్తి రాము తదితరులు పాల్గొన్నారు.

## శుద్ధి చేసిన మంచినీరు పంపాలి

**మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 9 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో పని చేసే కార్మికులకు శుద్ధిచేసిన మంచినీటిని పంపాలని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. జీఎం ఆఫీసు వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్ నుండి అండ్ గ్రౌండ్ మైన్‌కు వచ్చే గోదావరి నీటిని ఆర్వో ప్లాంట్ వద్ద శుద్ధి పరిచిన తర్వాతనే నీటిని పంపాలని అన్నారు. ఇప్పటి వరకు నీటిని ఎలాంటి శుద్ధి చేయకుండా పంపడం వల్ల కార్మికులు తాగి అనారోగ్యం పాలవుతున్నారు. అండర్ గ్రౌండ్‌లోకి త్రాగు నీటి కోసం వేసిన పైపులైన్ తుప్పు పట్టి చిలుము వాసన వస్తున్నాయని అన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని అన్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల కార్మికులు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. కార్మికుల ప్రాణాలతో అధికారులు చెలగాటం ఆడటం సరి కాదన్నారు. ఏరియా అధికారులు శుద్ధి చేసిన త్రాగు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో టీబీజీకేఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలిగా ఉమా

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 9 :*



జిల్లా ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలిగా చిత్తలూరి ఉమాను నియమించారు. జిల్లా ఆర్యవైశ్య మహా సభల అధ్యక్షులు దార రమేష్ మంగళవారం చిత్తలూరి ఉమాకు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘం గౌరవ అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, చిట్లూరి నాగరత్నం, జిట్టకుర్తి నారాయనమ్మ, ఇనుమతి స్వప్న, సమీరా, లక్ష్మి, దీప్తి పాల్గొన్నారు.

## ఎస్సై శ్రీరాముల శ్రీను మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

**మణుగూరు మండల, పట్టణ సీపీఐ కార్యదర్శి జంగం, దుర్గ్యాల**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 9 :*



అశ్వారావు పేట ఎస్సై శ్రీరాముల శ్రీను మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని మణుగూరు మండల, పట్టణ సీపీఐ కార్యదర్శి జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్‌లు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఎస్సై శ్రీనివాసు మృతిపై రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నో ఇబ్బందులు పడుతూ ఉన్నత స్థాయికి ఎదిగిన యువ ఎస్సై శ్రీను ఆత్మహత్యకు కారకులైన వారిని వదిలిపెట్టవద్దని అన్నారు. అన్ని రకాలుగా ప్రభుత్వం ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. నిజాయితీగల ఓ పోలీసు ఆఫీసర్‌ను పోలీసు శాఖ కోల్పోయిందని వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో తోట రమేష్, ఎస్వీ నాయుడు, ఆదర్ల రాములు, కొత్తపల్లి సీతారాములు, శ్రీరాములు, ఆంజనేయులు పాల్గొన్నారు.

## రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలి

**మణుగూరు తహసీల్దార్‌కు బీజేపీ నాయకుల వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జులై 9 :*



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతుల పంట రుణాలు మాఫీ చేసి వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం మణుగూరు మండల పట్టణ బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు మణుగూరు తహసీల్దార్ వి.రాఘవరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. బీజేపీ నాయకులు పున్నం భిక్షపతి, లింగంపల్లి రమేష్, బోగె చందర్‌రావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఘనసన్మానం

*అశ్వాపురం,జులై09,ప్రభాతవార్త.*



మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుదీర్ఘకాలం పాటు పనిచేసి బదిలీపై వివిధ పాఠశాలలకు వెళ్ళిన తొమ్మిదిమంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను మంగళవారం పాఠశాల అధ్యాపకులు వీడ్కోలు సమావేశం ఏర్పాటుచేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ గత సంవత్సరం పదవతరగతి ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించి మండలంలో ప్రథమస్థానంలో నిలవడం సంతృప్తి నిచ్చిందన్నారు. బదిలీ అయినవారిలో ప్రేమ్‌సాగర్ మురళి అనురాధ వెంకటేశ్వరరెడ్డి జయప్రద ప్రేమకుమారి విజయభాస్కర్ వేదకుమారి శారద వున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపీ వరప్రసాద్ శ్రీనివాసరెడ్డి వీరయ్య శ్రీనివాసరావు ఉషశ్రీ సత్తిబాబు పాల్గొన్నారు.

# ఏజెన్సీ గ్రామాలకు సీతారామ ప్రాజెక్టు నీటిని అందించాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాలలోని ఏజెన్సీ ప్రాంతాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా సాగునీటిని అందించాలని న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వర్‌రావు, ఇఫ్టూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి డిమాండ్ చేశారు. మంగళవారం ఏజెన్సీ ప్రాంతాలకు సీతారామ ప్రాజెక్టు ద్వారా నీటిని అందించాలని మండలంలోని మర్రిగూడెం, పోలారం, బొంబాయితండా, బద్రుతండా గ్రామాల్లో ఆందోళనలు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత తలాపున గోదావరి నదిపై నిర్మాంచే ఈ ఎత్తిపోతల పథకంతో ఏజెన్సీ ప్రాంతాలకు



సాగునీటిని అందించాలని ఆందోళనలు చేపట్టామని అన్నారు. 2018లో కాంగ్రెస్ పార్టీ జెండాపై గెలిచిన ఎమ్మెల్యే బానోత్ హరిప్రియనాయక్ అభివృద్ధిలో బాగంగానే సీతారామ ప్రాజెక్టు నీటిని ఇల్లెందు ఏజెన్సీ గ్రామాలకు అందిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అందులో బాగంగానే అధికార పార్టీలో చేరినట్టు పేర్కొని విస్మరించారని అన్నారు. శంకుస్థాపన చేసిన సమయంలో ఎమ్మెల్యేగా కోరం కనకయ్య, మంత్రిగా తుమ్మల నాగేశ్వర్‌రావు ఉన్నారని నేడు కూడా వారే ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్నప్పటికీ నీటి మళ్లింపు జరుగుతుంటే ఎలా సమర్థిస్తారని అన్నారు. టీఆర్ఎస్ ఏజెన్సీ ప్రాంతానికి చేసిన అన్యాయాన్ని కాంగ్రెస్ అంతకుమించి ద్రోహం చేస్తుందని పేర్కొన్నారు. రోళ్లపాడును రిజర్వాయర్‌గా మార్చి ఏజెన్సీ ప్రాంతానికి అందించేలా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాంకుడోత్ సరోజన, కల్తి సీతారాములు, భూక్య మంగ్య, పంది్రల్లపల్లి వీరన్న, తొడుసు రామచంద్రు, ఇరుప విజయ్, మంగన్న, దారావత్ మంగీలాల్, దేవిజా, లక్ష్మానాయక్, వాంకుడోత్ హర్ష, బావుసింగ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మనుగడను కాపాడేది ఏఐటీయూసీ మాత్రమే

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: సింగరేణి మనుగడను కాపాడేది కేవలం ఏఐటీయూసీ మాత్రమేనని ఏరియా ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ అన్నారు. బొగ్గు బ్లాకుల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నాలుగోరోజుకు చేరుకున్న సందర్భంగా మంగళవారం దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలం, ప్రయివేటీకరణతో సింగరేణి మనుగడను ప్రశ్నార్థకంగా చేస్తుందని విమర్శించారు. సింగరేణి కోసం ఎంతటి పోరాటాలకైనా



ఏఐటీయూసీ సిద్ధమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎన్నికల్లో పదవుల కోసం చొక్కాలు మార్చే విధానానికి ఏఐటీయూసీ ఎన్నడూ దూరంగా ఉంటుందని సింగరేణి ఆవిర్భావం నుంచి కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే ఉంటుందని అన్నారు. సింగరేణిని కష్టాల్లో నుంచి కాపాడుతూ కార్మికులను కంటికి రెప్పలా కాపాడుతున్న ఏఐటీయూసీకి కార్మికులే అండ అని తెలిపారు. ఈ దీక్షల్లో దేవరకొండ శంకర్, పట్టణ ప్రధాన కార్యదర్శి బందం నాగయ్య, బ్రాంచి సహాయ కార్యదర్శి గడదాసు నాగేశ్వర్‌రావు. టీజేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోత్ కృష్ణ, ఆంజనేయులు, మైకేల్, సామల శ్రీనివాస్, రమేశ్, శ్రీనివాస్, రంజిత్, రవి, చంద్రశేఖర్, సూర్యప్రకాశ్, బంటు యాదగిరి పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని ముందుకు సాగాలి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకుని విద్యను అభ్యసించాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దుటూరి నరేశ్, మండల, పట్టణ సంఘం అధ్యక్షులు పొద్దుటూరి నాగేశ్వర్‌రావు, ఆర్యపల్లి రాధాకృష్ణ అన్నారు. మంగళవారం ఆర్యవైశ్య సంఘం సభ్యులు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 50 మంది పేద విద్యార్థులకు రూ. 25వేల విలువ చేసే నోట్‌పుస్తకాలు, పెన్నులను అందించారు. పట్టణంలోని జేబీఎస్, గర్ల్స్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ నేటి సమాజంలో చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు



ఉంటుందని తెలిపారు. ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలతో ఆర్యవైశ్యులకు సమాజంలో మర్చి గుర్తింపు ఉందని తెలిపారు. విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలని వారి కలలను నెరవేర్చే విధంగా లక్ష్యాలను అధిగమించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నరేంద్రుల అనుబాబు, కండె రమేశ్, మాజీ ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి మధుబాబు, గౌరిశెట్టి పురుషోత్తం, గోరంట్ల విజయ్‌కుమార్, కోశాధికారి మైలవరపు బసవయ్య, గండె సురేశ్, ప్రొద్దుటూరి మణి, ప్రమీల, పల్లెర్ల విఘ్నేశ్వరి, నాగమణి, అలేఖ్య, పద్మ, శకుంతల, మానస పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా,జులై09,ప్రభాతవార్త: వైరా గ్రంథాలయాన్ని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైరా గ్రంథాలయాన్ని సందర్శించి అక్కడ పోటీ పరీక్షలకు చదువుకుంటున్న విద్యార్థులకు అటువంటి వసతులు ఉన్నాయా బిల్డింగ్ పరిస్థితి ఏమిటి



కొన్ని వసతులు చేయాలని అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులను అడిగి సమస్యలు మరీ తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మాదినేని సునీత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరు సీతారాములు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారాం, యూత్‌కాంగ్రెస్ నాయకులు కొప్పురావూరి శబరినాథ్, పల్లపు కొండలు, వాడపల్లి రామారావు, ఏదునూరి శ్రీను, తోటకూర గోపి , తోటకూర వీరబాబు, మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుడు 108 రోజుల ఫలహార దీక్ష

ఆళ్లపల్లి జులై 09 ప్రభాతవార్త: మండలకేంద్రంలో జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాషా ఓల్డ్ పెన్షన్ స్కీం ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎలక్షన్ ఎస్‌జీటీలకు ఓటుహక్కు సాదన కోసం 108 రోజుల ఫలహార దీక్ష చేస్తుండగా మంగ్లవారం సీపిఐ పార్టీ తరుపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని సీపిఐ వైస్ఎంపీపి జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాడు పాషా ఓల్డ్ పెన్షన్ స్కీం ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎలక్షన్ ఎస్‌జీటీలకు ఓటుహక్కు సాదన కోసం 108 రోజుల ఫలహార దీక్ష న్యాయ సమ్మతమైనదని ఈ డిమాండ్లను తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి స్పందించి పరిష్కరించాలని వారన్నారు. దీక్ష పూర్తియ్యేవరకు ప్రధానోపాధ్యాయుడు పాషాకు అన్నిరకాలుగా మా మద్దతు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే రహీం, కొమరం హనుమంతు,పరమ ఇమ్మానుయెల్, కుంట మహాదేవ్ బిక్షం తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనందర్ తెలిపారు. మంగళవారం జీఎం కార్యాలయంలో బ్యాంకు అధికారులు జీఎంను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు యాక్సిడెంట్ ఇన్సు రెన్స్ పేరిట హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుతో 26.02.224న ఒప్పందం చేసుకుందని తెలిపారు. ప్రతి కార్మికుడు బ్యాంకులో జీరో అకౌంట్‌ను తీసుకోవాలని పేర్కొన్నారు. కార్మికుడు విధుల్లో లేదా బయట చనిపోతే కుటుంబానికి ఇన్సు రెన్స్ డబ్బులు రూ.20 లక్షలు భీమా వస్తుందని అన్నారు. కార్మికుడు డెబిట్ కార్డును 6 మాసాలకు ఒకసారి స్వైపింగ్ చేసి ఉపయోగించినట్లైయితే ఆ కుటుంబాలకు అదనంగా రూ.10 లక్షలు, కార్మికుడి కుటుంబంలోని పిల్లలు చదువుకున్నట్లయితే రూ.4లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికులు బ్యాంకులో ఖాతా నమోదు చేసుకోవాలని సూచించారు. ఖాతా తీసుకునేందుకు ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, ఫోటో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజియం పర్సనల్ జి.వి.మోహన్‌రావు, డిజియం సివిల్ రవికుమార్, ఫైనాన్స్ మేనేజర్ మధుబాబు, బ్యాంకు అధికారులు రహీం పాషా, లక్ష్మినారాయణ, రవి, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ఉచితంగా స్టడీమెటీరియల్



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న సైన్స్ విద్యార్థులకు యూఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న సామిత్ స్టడీమెటీరియల్‌ను అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ రామలింగేశ్వర్‌రావు ప్రోత్సాహంతో మంగళవారం కళాశాలలో విద్యార్థులకు రూ.5వేల విలువగల స్టడీమెటీరియల్‌ను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించే విధంగా సామిత్ ముందుకు రావాడం సంతోషకమని తెలిపారు. ఈ సందర్భంగా సామిత్‌ను కళాశాల లైబ్రేరియన్ ఖాసీం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జాన్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

## అష్ణగుర్తిలో మెగా వైద్యశిబిరం

వైరా,జులై09,ప్రభాతవార్త: వైరా మండలంలోని అష్ణగుర్తి గ్రామంలో గుమ్మా రోశయ్య ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. యోశధ హాస్పిటల్ మలకపేట గుండెకు సంబంధించిన పరీక్షలు బిపి, షుగర్, శరత్ మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ ఖమ్మం వారిసహకారంతో ఉచిత కంటి పరీక్షలు చేశారు. అంకురా ఆసుపత్రి వారు చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీచేశారు.

## వైకుంఠ దామంలో మొక్కలు నాటిన కాటికాపరులు



**ఖమ్మం కార్పోరేషన్, జులై 9, ప్రభాతవార్త :**
ఖమ్మం నగరంలోని 28వ డివిజన్ ప్రకాష్‌నగర్ చిన్న మున్నేరు వద్ద ఉన్న వైకుంఠ దామంలో కాటికాపరి జాంబవంతుడు సొసైటి అధ్యక్షులు చెరుకుపల్లి బాలు ఆధ్వర్యంలో మంగళవారం హరితహారంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 29వ డివిజన్ కార్పోరేటర్ కొప్పెర సరిత ఉపేందర్ మొక్కలు నాటారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మొక్కలు జీవకోటికి ప్రాణాధారం అన్నారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటికాపరులు పంది వేణు, కె.సైదులు, పడిశాల వీరస్వామి, గట్టికొండ చుక్కయ్య, కె.కాశయ్య, సీతారాములు, కోటయ్య పాల్గొన్నారు.

## ఘనంగా శీతల భవాని పండగ మహోత్సవం

**ఖమ్మం కల్చరల్ జులై, 9, ప్రభాతవార్త :**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంగళవారం ఘనంగా శీతల భవాని పండగ మహోత్సవం జరుపుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో





గోరు బంజారా సమాజం ప్రతి తండాల్లో శీతల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ పండగలో మనం ఒక్కరే కాదు ప్రపంచంలోని అందరూ బాగుండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బంజారా తండా పెద్దలు, నాయకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. తెంగాణ గోర్ బంజారా ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ భూక్యా శోభన్ నాయక్, ప్రదాన కార్యదర్శి బి.లచ్చునాయక్, ఉపాధ్యక్షులు, బి.కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు భుక్యా దేవలాల్ నాయక్, దేవేందర్ నాయక్, సూదర్ సింగ్రామ పెద్దలు భూక్యా బాపుచంద్, భూక్యా రూపాసింగ్, భూక్యా మోతిసింగ్, కిషన్, శంకర్, సూధర్, దోరా సింగ్, నరేష్, దేవేందర్, మహేష్, నాగేశ్వరరావు, రాధాకృష్ణ, జితేందర్ బాలుద్వాలి, బుచ్చమ్మ, కాంతమ్మ, రాజ్యాలక్ష్మి, రాజేశ్వరి కౌసల్యా, గమ్మ, హిమబిందు, సుజాత, అరుణ, రామ, నిర్మల, దేవి, జనమ్మ, వినీష్, రేణుక, తులసి, రత్నాలి తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి మోడల్ స్కూల్ విద్యార్థికి అభినందనలు



**కారేపల్లి, జులై 9, ప్రభాతవార్త :**
కారేపల్లి మోడల్ స్కూల్‌లో చదివిన పూర్వ విద్యార్థి బి.వేణు కవిత్వం మూడు భాషల్లో ముద్రించిన ఫెస్టివల్ అనే కవిత సంకలనంలో ముద్రించబడింది. దీంతో ఆ విద్యార్థిని మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అక్తర్ ఉజుమాన్‌తో పాటుగా ఉపాధ్యాయుల బృందం ఆ విద్యార్థిని అభినందించారు. వేణు బయ్యారం మండల కాచనపల్లి గ్రామంలో జన్మించాడు. పండగ సందడి అనే శీర్షికతో తాను రాసిన కవిత సంకలనంలో ముంద్రించబడటంతో అతను ఆ పుస్తకాన్ని తాను చదువుకున్న మోడల్ స్కూల్‌కు తీసుకువచ్చి ప్రధానోపాధ్యాయులకు చూపించి ఆవిష్కరించవలసిందిగా కోరాడు. దాంతో ప్రధానాపాధ్యాయులు మిగతా ఉపాధ్యాయ బృందంతో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థిని ఆయన అభినందిచడంతోపాటు ఇతర విద్యార్థులు కూడా వేణును ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అదేవిదంగా వేణుకు కవితలు రాయడంలో ప్రోత్సహించిన ఆంగ్ల ఉపాధ్యాయుడిని, ఇతర ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.

## పానుగంటి కుటుంబానికి తుమ్మల పరామర్శ



**దమ్మపేట,ఏజెన్సీ,జులై,9,ప్రభాతవార్త ;**
కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మాజి సర్పంచ్,ఎంపిపి,కాంగ్రెస్ పానుగంటి సత్యం ఆనారోగ్యంతో రెండు రోజుల క్రితం ఆయన స్వగృహం దమ్మపేటలో మృతి చెందారు.విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరవు పానుగంటి వాసనికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి పానుగంటి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.పానుగంటి తో తనకున్న అనుబందాన్ని కుటుంబ సభ్యులతో పంచుకున్నారు.పానుగంటి సత్యం మృతి చెందిన రోజు తను రాలేకపోయనన్నారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో పామాయిల్ రాష్ట్ర అధ్యక్షులు సొసైటి అడ్వైజరి కమిటి సభ్యులు ఆలపాటి రామచంద్ర ప్రసాద్,కె.వి. సత్యనారాయణ, పోతినేని శ్రీరామ వెంకట్రావు,గడ్డి పాటి సత్యం,పగడాల రాంబాబు,కక్కిరాల రమేష్,వలిపాషా,చిట్టిబాబు తదితరులు పాల్గోన్నారు.

## లచ్చాపురం యూత్‌కు వాలీబాల్ కిట్ అందజేత

**దమ్మపేట, జూలై 9 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని లచ్చాపురం యూత్ సభ్యులకు మండల కాంగ్రెస్ నాయకులు మరియు రాష్ట మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అనుచరుడు చామర్తి గోపిశాస్త్రి వాలీబాల్ కిట్‌ను మంగళవారం అందజేశారు. గ్రామ యూత్‌ను క్రీడల్లో ప్రోత్సహించేందుకు గాను ఆయన వారికి వాలీబాల కిట్‌ను పంపిణీ చేశారు. కాగా వాలీబాల్ కిట్ అందజేసిన ఆయనకు లచ్చాపురం యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ జెడ్పీటిసి కుటుంబాన్ని పరామర్శించిన తుమ్మల

**దమ్మపేట, జూలై 9 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం మండలంలోని అంకంపాలెం గ్రామంలో మాజీ జెడ్పీటిసి కుటుంబాన్ని పరామర్శించారు. మాజీ జెడ్పీటిసి కోంద్రు శ్రీరాములు



సతీమణి, మండల కాంగ్రెస్ నాయకులు కోంద్రు ప్రసాద్ మాతృమూర్తి లక్ష్మిదేవి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాగా వారి నివాసానికి వెళ్ళిన ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ, ఎంపిపి సోయం ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన విద్యా విధానంలో బోధించాలి:సిడిపిఓ



**అశ్వారావుపేట రూరల్, జూలై 9 ప్రభాతవార్త:**
అంగన్‌వాడీ కేంద్రాలలోని చిన్నారులకు జాతీయ నూతన విద్యా విధానం ద్వారానే బోధన జరగాలని ఐసిడిఎస్ సిడిపిఓ రోజారాణి పేర్కొన్నారు. జాతీయ నూతన విద్యా విధానంపై మండలంలోని 3వ బ్యాచ్ అంగన్‌వాడీ టీచర్‌లకు మంగళవారం శిక్షణ ముగిసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను కేంద్రాల్లో అమలు చేసి విద్యార్థులను సంసిద్ధులను చేయాలని అన్నారు. ఈ శిక్షణలో మాష్టర ట్రైనీగా జె వరలక్ష్మి వ్యవహరించగా మండలంలోని ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## బ్రిడ్జి పనులు వేగవంతం చేయండి : తుమ్మల



**అన్నపురెడ్డిపల్లి, జులై 09, ప్రభాతవార్త**
ఉమ్మడి జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సీతారామా ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తిచేసి నీళ్ళుపారించాలని సంబందిత అధికారులను రాష్ట్ర వ్యవసాయశాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.మంగళవారం మండల పరిధిలోని గుంపెన శివారు నేషనల్ హైవే పై జరుగుతున్న బ్రిడ్జి పనులను కలెక్టర్ జితేష్ పాటిల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఈ నెలలో సీతారామాప్రాజెక్టు మోటర్ల ద్వారా నీళ్ళు పారించేందుకు ట్రైల్ రన్ ఉందని, కాలువల మీద ఉన్నటువంటి బ్రిడ్జిల పనులనుత్వరగా పూర్తిచేయాలన్నారు. సీతారామా ప్రాజెక్టు వల్ల ఉమ్మడి జిల్లాలు సస్యశ్యామలం అవుతాయని, చెరువులునీళ్ళతో కళకళలాడుతాయన్నారు. మంత్రి వెంట స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణ, ఐటిడిఏ పిఓరాహుల్, ఎస్పీ రోహిత్‌రాజ్ పలువురు అధికారులు ఉన్నారు.

## సేవ చేస్తే ప్రజల గుండెల్లో ఉంటారు: జారే



**అన్నపురెడ్డిపల్లి, జులై 09, ప్రభాతవార్త**
ప్రజా ప్రతినిధులు సేవ చేస్తే ప్రజల గుండెల్లో ఉంటారని స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణఅన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదికలో జరిగిన చివరి సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగావిచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని ప్రజాసేవ చేస్తే మరికొంత కాలంగుర్తుంచుకుంటారని, మరోక సారి ప్రజా ప్రతినిధులుగా అవకాశం దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురుఅధికారులు, ప్రజాప్రతినిధులు జారే ఆదినారాయణను శాలువాతో సత్కరించారు. సమావేశానంతరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వన మహోత్సవంలో పాల్గొని విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.మొక్కల పెంపకాన్ని ఒక యజ్ఞంలా తీసుకుని నాటిన ప్రతి మొక్కను బ్రతికించాలని, పర్యావరణ పరిరక్షణలోవిద్యార్థులు భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాలలో తహశీల్దార్ జగదీశ్వర ప్రసాద్,ఎంపిడిఓ మహాలక్ష్మి, ఎంపిపి సున్నం లలిత, జడ్పీటిసి లాలమ్మ, ఏడిఏ అఫ్జల్ భేగం, వైద్యాధికారి ప్రియాంక,విద్యాశాఖాధికారి సత్యనారాయణ, ఏఓ అనూష, సిడిఓ నిర్మలాజ్యోతి, పాల్గొన్నారు.

## పాపటపల్లిలో వనమహోత్సవం

**రఘునాథపాలెం, జులై 9, ప్రభాతవార్త:**
పర్యావరణ పరిరక్షణ కాంక్షిస్తూ వన మహోత్సవంలో భాగంగా మంగళవారం మొక్కలు నాటి వాటి ఆవశ్యకతను వివరించారు. రఘునాథపాలెం మండలం ప్రజా పరిషత్ అధ్యక్షురాలు భూక్య గౌరి ఆధ్వర్యంలో పాపటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత సమీపంలో పాఠశాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్యలాలు, పంచాయితీ కార్యదర్శి మిట్టపల్లి వెంకటరమణ, పాఠశాల ఉపాద్యాయులు ఆశా వర్కర్లు, గ్రామ పంచాయితి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని మేట్స్ వినతి

కారేపల్లి, జూలై 9, ప్రభాతవార్త



2 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని కోరుతూ కారేపల్లి మండలంలోని జాతీయ గ్రామీణ ఉపాధి పథకం హామీ మెట్స్ మంగళవారం ఖమ్మంలో డీఆర్డీఏ అడిషనల్ పీడీని కలసి వినతిపత్రం అందజేసి తమ సమస్యలను వివరించారు. మేట్స్ నాయకుడు భూక్యా లక్ష్మణ్ మాట్లాడుతూ.... జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పతకంలో కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ హాజరు చూసుకుంటూ తాము ఎన్నో ఇబ్బందులు పడుతున్న 2సంవత్సరాల నుండి తమకు వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా కూలీలకు 5వారాల కూలీ చెల్లించాల్సి ఉందన్నారు. వేతనాలు రాకపోవడంతో తమ కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని, అందుకే ప్రభుత్వం తమకు వెంటనే వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ విజేత, మేట్స్ భూక్యా లక్ష్మణ్, గుగులోత్ ప్రసాద్, దేవేందర్, గుగులోత్ రాందాస్, కురసం చైతన్య, ప్రవీణ్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## 5వ వార్డులో డ్రైడే కార్యక్రమం

వైరా,జులై09,(ప్రభాతవార్త:



వైరా 5వ వార్డులో కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం డ్రైడే నిర్వహించారు. కౌన్సిలర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు బారిన పడకుండా వర్షాకాలంలో మన పరిసర ప్రాంతాలని శుభ్రంగాఉంచుకొని మన ఇళ్ళల్లో ఉన్న పాత డబ్బాలు కూలర్లలోని మురికినీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సునీత తెలిపారు. డెంగ్యూ, మలేరియా వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలోఆర్పి నాగమణి, ఆశావర్కర్ రేణుక పాల్గొన్నారు.

## ప్రకృతి పండుగ సీట్ల

వైరా,జులై09,(ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో గల సేవాలాల్ ఉత్సవ కమిటీ పాత తండా వారి ఆధ్వర్యంలోని మంగళవారం సీట్ల పండుగను ఘనంగా జరుపుకు న్నారు. ఈ పండుగను పెద్దలచే గిరిజన గిరిజనులకు ముద్రతమైన ప్రతిపాదమైన వేడుక ఊరేగింపుతో డప్పు వాయిద్యాలతో మేళతాళాలతో గుడి వద్దకు వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆటపాటలు డాన్సులు వేశారు.

## కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయాలి



వైరా,జులై09,(ప్రభాతవార్త:

కౌలు రైతులకు ప్రభుత్వం సాగుదారులుగా గుర్తించి రైతు భరోసా బ్యాంకు రుణాలు మంజూరు మార్కెట్ క్రయ విక్రమాల్లో ఇబ్బందులు తలెత్తకుండా గుర్తింపుకార్డులు జారీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు. లాలాపురంలో మంగళవారం కౌలు రైతు కుటుంబాలను సాగు సమస్యలపై సర్వే నిర్వహించారు. మార్కెట్‌లో పంట విక్రయం సందర్భంగా రైతు ప్రభుత్వం ప్రకటించిన ధర కూడా పొందలేకపోతున్నాడని కౌలు రైతులు మెజారిటీగా మిర్చి, పత్తి సాగు చేస్తుంటే మిర్చి పంటకు మద్దతు ధర లేదని రైతులు తెలిపారు. ప్రభుత్వాలు బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వకపోవడంతో ప్రైవేటు సంస్థలు వ్యక్తులపై ఆధారపడి పంట ఎట్టుబడి సమకూర్చుకుంటున్నామని, వడ్డీ రాయితీ రుణమాఫీ కౌలు రైతులకు అవకాశం లేకుండా పోయిందని కౌలు రైతులను సాగుదారులుగా గుర్తించి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎస్‌డి.పాషా, వినయ్, గోపాలరావు, ప్రభాకర్, భూషణం, బాబు, సతీష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రహదారికి బీటీ ఏర్పాటు చేయాలి...

కారేపల్లి, జూలై 9, ప్రభాతవార్త :



సింగరేణి మండలం పోలంపల్లి భాగ్యనగర్‌తండా గ్రామాల మధ్య గల రెండున్నర కిలోమీటర్ రహదారి మార్గాన్ని బీటీ ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ న్యూడెమోక్రసీ మాస్‌లైన్ నేతలు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ 2 గ్రామాల మధ్య రహదారి మార్గం గుంటల మయమై పాదచారులు సైతం నడవడానికి ఇబ్బందికరంగా మారిందన్నారు. గ్రామ పంచాయితీలు పోలంపల్లి, భాగ్యనగర్‌తండాలను కలుపుతూ ఏర్పాటు చేసిన మట్టి రోడ్డు అధ్వాన్నంగా తయారైంది. సోలార్ ప్లాంట్ నుండి పోలంపల్లి పంచాయితీని కలుపుతూ భాగ్యనగర్ పంచాయితీ వరకు ఉన్నటువంటి ఈ రహదారి మార్గం దాదాపు 15సంవత్సరాల నుండి గుంతలు, కంకర తేలి ప్రజలు అనేక అవస్థలు పడుచున్నారు. ఇది దాదాపు 2.5మి వరకు ఉంటుంది. ఇట్టి విషయాన్ని అనేకమార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు తెలిసిన ఎలాంటి ఫలితం లేదన్నారు. ఈ విషయమై మీరు దృష్టి సారించి బీటీ రహదారి మంజూరి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోతు తేజ, డి సక్రు, తాటి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు



కారేపల్లి, జూలై 9, ప్రభాతవార్త :

ఆదివాసీ ఆడబిడ్డ మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు సింగరేణి మండలం గేటు రేలకాయలపల్లిలో మంగళవారం ఆదివాసీ యువ సైన్యం ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఉప సర్పంచ్ ఈసాల సందీప్, జవాజి అనంతకుమార్, మాజీ వార్డు నెంబర్ పూనెం సురేష్‌లు మాట్లాడుతూ.... పేదల పెన్నిధి.... నిరుపేదల ఆశాజ్యోతి సీతక్క నేటి యువతరానికి ఆదర్శమూర్తిగా నిలుస్తుందన్నారు. ప్రజలే తన ప్రాణమై... ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించి ప్రజల శ్రేయస్సు తన జీవితమై నేటి యువతరానికి స్ఫూర్తినిస్తుందన్నారు. తన మాటలే తూటాలై పేలడం జీవితమనే పుస్తకంలో పోరాట మన ఆయుధాన్ని ఎంచుకొని వెన్ను తిరగని పోరాట స్ఫూర్తితో ఉండే అడవి బిడ్డ అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూనెం శంకర్, పొడుగు అంజయ్య, పూనెం వెంకటేశ్వర్లు, తెల్లం అంజయ్య, ద్వారా పూనెం శ్రీను, పూనెం శివకృష్ణ, పూనెం భాస్కర్, ఈసాల రవితేజ, చింత నవీన్, పూసం ప్రవీణ్, పూసం శంకర్, వెళ్ళిపోయిన ప్రభాకర్, కల్తీ బాలకృష్ణ, పూనెం బాబురావు, పొడుగు అనిల్, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రతతోనే వ్యాధుల నియంత్రణ

కారేపల్లి, జూలై 9, ప్రభాతవార్త :



గ్రామాల్లో ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులను నియంత్రించవచ్చని పంచాయితీ కార్యదర్శి దేవి, ఏఎన్ఎం నాగమణి మంగళవారం పేర్కొన్నారు. కారేపల్లి మండలం మాణిక్యారం గుడితండాలో డ్రైడేను నిర్వహించారు. లార్వాను నిర్మూలించేందుకు యాంటీ లార్వా మందు (మలాథియాన్)ను సైడ్ కాల్వలలో, మురికిగుంటలలో గ్రామ పంచాయితీ సిబ్బంది స్ప్రే చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి ఇంటిలో ఇంకుడు గుంట ఉంటే వర్షపు నీరు రహదారుల పైకి రాదని అన్నారు. ప్రధానంగా నిల్వ ఉన్న నీరులో డెంగ్యూ దోమలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రతిరోజు ఆ నీటిని తొలగించాలన్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఇంటి పరిసరాలలో పాతటైర్లలో, తాగి పారేసిన కొబ్బరి బోండాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. కాచి, వడబోసిన నీటిని తాగాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల బారి నుండి తప్పించు కోవచ్చన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుందని ఈ విషయంలో గ్రామ పంచాయితీ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది బాణోత్ కిరణ్, భూక్యా మధు, పోతర్ల మోహన్‌రావు పాల్గొన్నారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## ఘనంగా దాటుడు పండుగ వేడుకలు



కారేపల్లి, జూలై 9, ప్రభాతవార్త :

సింగరేణి మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో మంగళవారం గిరిజనుల దాటుడు పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెంకటసాయి నగర్, గాదపాడు, భాగ్యనగర్‌తండా, మాణిక్యారం, రూప్లాతండా, భీమలపాడు గ్రామాలతో పాటు అనేక పంచాయితీలలో గిరిజనుల సాంప్రదాయానికి అనుగుణంగా ఈ పండుగ జరుపుకున్నారు. అలంకరించి దైవంగా కొలుస్తారు. 7గురు దేవతలు మేరమ్మ, తుల్జా, సీత్లా, మంత్రాల్, ద్వాల్ అంగల్, కంకాళి, హింగ్ల, మాతలను పూజిస్తారు. నైవేద్యంగా బియ్యంలో బెల్లం వేసి ఉడికించి పాయసం చేస్తారు. జొన్నలు, మొక్కజొన్నలతో గుగ్గిళ్ళు తయారు చేసి వాటిలో యెట రక్తంను కలుపుతారు. యేట పేగులను వేలాడ కట్టి వాటి కింది నుంచి పశువులను పంపుతూ కోడిని కోసి పశువులపై నుంచి విసిరివేయడం ద్వారా పశువులు సురక్షితంగా ఉంటాయనేది గిరిజనుల నమ్మకం. భవాని ప్రతిమల ఎదురుగా కొద్ది దూరంలో లుంకడ్యా పేరు మీద రాయితో చేసిన ప్రతిమను భవానీల వైపు చూసే విధంగా ఉంచారు. లుంకడ్యా ప్రతిమ మీద పద్ద నీరు గుంతలో పడేలా గుంతను తీసి ఉంచారు. ఇలా పండుగ సంబరంగా జరుపుకున్నారు. వెంకటసాయి నగర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకటసాయినగర్, బంజారా పెద్దమనిషి లక్ష్మణ్‌నాయక్, రాంబాబు, ఈశ్వర్, నాగేశ్వరరావు, శంకర్‌నాయక్, సీతారాములు నాయక్, బిచ్చానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు మైనార్టీల వినతి



కారేపల్లి, జూలై 9, ప్రభాతవార్త :

మైనార్టీలకు సంబంధించి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మైనార్టీ కాంగ్రెస్ నేతలతో వినతిపత్రం అందజేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సమక్షంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ సింగరేణి మండలంలో గల మైనార్టీలకు సంబంధించిన అభివృద్ధి (మస్జీద్, ఖబర్దన్, షాదిఖాన) పనుల గురించి వివరిస్తూ వినతిపత్రం అందజేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సింగరేణి మండల కో ఆప్షన్ మెంబర్ ఎండీ హనీఫ్, షాదిఖాన చైర్మన్ షేక్ షఫీ, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్‌పాషా (పేరు) మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి వీరప్రతాప్ (టోనీ), షేక్ షంషోద్దీన్, షేక్ యాకూబ్ అలీ, షేక్ తౌహీద్, మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవంలో కదం తొక్కిన విద్యార్థినీ విద్యార్థులు

## దారి పొడవునా నినాదాలు మొక్కలు నాటటం కాదు పోషించడమే ప్రధాన లక్ష్యం

*తల్లాడ, జులై 09, (ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో 75వ వన మహోత్సవ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తరలిరావడంతో పాటు వారికి ర్యాలీలో ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడి సిబ్బంది,



ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు తరలిరావడంతో వన మహోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎమ్మెల్యే మట్టా రాగమయి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టగా రింగ్ రోడ్డు సెంటర్లో డివైడర్‌పై కుండీల్లో మొక్కలు నాటిన అనంతరం కిలోమీటర్ వరకు ర్యాలీలో పాల్గొని తల్లాడ పంచాయితీకి కేటాయించిన వెంచర్‌లో



విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంచర్‌లో జిల్లా పరిషత్ సీఈఓ వినోద్, ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి, రేంజర్ అరవింద్, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, ఎస్సై బి. కొండలరావు తో కలిసి మొక్కలు నాటారు. విద్యార్థులు దారి పొడవునా మొక్కలపై నినాదాలు చేసుకుంటూ ప్లే కార్డులు చేతబూనారు. ఈ సందర్భంగా వెంచర్ వద్ద ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కలు నాటటంతో పాటు వాటిని పెంచి పోషించాల్సిన బాధ్యత విద్యార్థినీ విద్యార్థులపై ఉందని, పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులను ఏమి చేయాలని ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్ఎస్‌పి స్థలాల్లో గతంలో మార్కెట్‌కు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. మంగళవారం ఉదయమే వన మహోత్సవ ర్యాలీ ఏర్పాటు చేయమని ఎమ్మెల్యే ఆదేశించడంతో ఎంపిడిఓ, ఎంపిఓ, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలను కార్యక్రమంలో భాగస్వాములను చేయగా వివిధ పాఠశాలల నుండి వందల సంఖ్యలో పాఠశాల విద్యార్థులు హాజరు కావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎన్. దామెదర ప్రసాద్, నాయకులు దగ్గల



రఘుపతిరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, దుండేటి వీరారెడ్డి, దిరిశాల నరసింహారావు, రాయల రాము, తుమ్మలపల్లి రమేష్, ఓబుల సీతారామిరెడ్డి, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, దగ్గుల నాగిరెడ్డి, వేమిశెట్టి నాగన్న, కేతేపల్లి భాస్కర్‌రావు, పిఆర్ ఎఈ అశోక్, ఉపాధ్యాయులు దగ్గుల కమలాకర్‌రెడ్డి, ఉంగరాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సౌకర్యాల కొరతతో డబుల్ బెడ్రూమ్ లబ్ధిదారుల అవస్థలు

*కల్లూరు, జులై 09, (ప్రభాతవార్త*

మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో గత ఐదు సంవత్సరాల క్రితం ప్రభుత్వం 40 మంది పేదలకు డబుల్ బెడ్రూమ్ నిర్మాణాలు చేసి పేద ప్రజలకు పంపిణీ చేశారు. ఆ గృహాలలో రోడ్డు సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేనందున, అవాసం ఉంటున్న గృహస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మౌళిక వసతులు కల్పించకుండానే పంపిణీ చేసి గృహ ప్రవేశాలు కల్పించడంతో గృహాలలో ఉంటున్న లబ్ధిదారులు డ్రైనేజీ లేకపోవడం వలన దోమలు వ్యాప్తి చెందడంతో జ్వరాల బారిన పడుతున్నారు. రోడ్డు సౌకర్యం లేనందున సీపంలోని పల్లె ప్రకృతి వనంతో పాటు చెత్తా చెదారం పేరుకుపోయి



ఉండటం వలన రాత్రి కాలంలో పాములు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో నివాసం ఉండాలంటే భయభ్రాంతులకు గురవుతున్నామని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఐదు సంవత్సరాల నుంచి కనీసం సౌకర్యాలు లేనందున ప్రభుత్వ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తూ పేదలు ఆరోగ్యాన్ని గాలికి వదిలేసారని తెలుపుతున్నారు. డబుల్ బెడ్రూమ్ కాలనీలో వీధిలైట్లు సక్రమంగా వెలగకపోవడంతో అంధకారంలో ఉంటున్నామని వివరించారు. డబుల్ బెడ్రూమ్ సముదాయంలో విపరీతంగా గడ్డి పెరగడం, దోమలకు అనుకూలంగా ఉండటం, చెత్తా చెదారం గృహాల మధ్యనే ఉండటం, డ్రైనేజీ అస్తవ్యస్తంగా రోడ్డు మార్గం లేనందున అవస్థలు పడుతున్నామని మర్లపాడు డబుల్ బెడ్రూమ్ వాసులు మండల శాఖ అధికారులకు విన్నవించుకుంటున్నారు. సమస్యలు పరిష్కరించలేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## మండలంలో ప్రారంభమైన ఖరీఫ్ నాట్లు



*కల్లూరు, జులై 09, (ప్రభాతవార్త*

మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఖరీఫ్ వరినాట్లు ప్రారంభమయ్యాయి. చిన్నకోరుకొండి, పెద్ద కోరుకొండి, చెన్నూరు, లింగాల, చంద్రుపట్ల, ఎర్రబోయినపల్లి, బత్తులపల్లి, పేరువంచ తదితర గ్రామాలలో నీటి సౌకర్యం కలిగిన నేల బావులు, విద్యుత్, వ్యవసాయ బోర్ల పరిధిలో కరివేద పద్ధతిలో 8 వేల ఎకరాల్లో దమ్ములు చేసి, నాట్లు 13 వేల ఎకరాలలో నాట్లు వేస్తున్నట్లు రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతానికి ఖరీఫ్ సీజన్లో వరి నాట్లకు నీటి సౌకర్యం కలిగిన ప్రాంతాలలో నాట్లను వేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారి రూప తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో ఋతుపవనాలు ప్రవేశించడం వలన వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు ఏఓ తెలిపారు.

## గుండె జబ్బు బాధితురాలికి ఆర్థిక సహాయం

*కల్లూరు, జులై 09, (ప్రభాతవార్త*

కప్పలబంధం గ్రామానికి చెందిన మంచాల చిన్న బుజ్జయ్య కుమార్తె గత కొన్ని నెలలుగా గుండెజబ్బుతో బాధపడుతుండటంతో బీరవల్లి మాధవ్ ఆధ్వర్యంలో కప్పలబంధం మై విలేజ్ అనే గ్రూప్ సభ్యులతో ఏకమై విద్యార్థులు, యువత, గ్రామస్థులు కలిసి బాధితురాలికి రూ. 10 వేలు నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన మద్యం వ్యాపారి



*తల్లాడ, జులై 09, (ప్రభాతవార్త*

స్థానిక శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్‌ను మద్యం వ్యాపారి దగ్గుల శ్రీనివాసరెడ్డి, రజని దంపతులు సన్మానించారు. మంగళవారం తల్లాడ ఎంపిటిసి దగ్గుల రఘుపతిరెడ్డి గృహానికి తేనేటి విందుకు హాజరు కాగా, శ్రీనివాసరెడ్డి దంపతులతో పాటు దగ్గుల రజని కూడా సన్మానం చేశారు.

## ఎడిట్ ఆప్షన్ కల్పించాలని వినతి

*కల్లూరు, జులై 09, (ప్రభాతవార్త*

ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారులలో అర్హులందరికి గ్యాస్ సబ్సిడీ, విద్యుత్ జీరో బిల్లులకు ఎడిట్ ఆప్షన్ కల్పించాలని కోరుతూ మంగళవారం ఏఐటియూసి ఆధ్వర్యంలో ఎంపిడిఓ చంద్రశేఖర్‌కు వినతిపత్రం సమర్పించారు. గత కొద్ది నెలలుగా తమకు సబ్సిడీ కావాలని జీరో బిల్ అవకాశం కల్పించాలని కోరుతూ ప్రజాపాలనలో పేదలు దరఖాస్తులు చేసుకోగా అందరికి అవకాశం రాక ఇబ్బందులు పడుతూ ఉండటంతో పేదలు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని, ప్రభుత్వం స్పందించి ఎడిట్ ఆప్షన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, సిపిఐ మండల కార్యదర్శి దామాల దయాకర్‌రావు, పలువురు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## రైతాంగానికి తక్షణమే ఋణమాఫీ, రైతు భరోసా అమలుచేయాలి



*తల్లాడ, జులై 09, (ప్రభాతవార్త*

రైతాంగానికి తక్షణమే ఋణమాఫీ, రైతు భరోసా అమలుచేయాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని తహశీల్దార్ కార్యాలయాలలో రైతాంగ సమస్యలపై వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో భాగంగా మంగళవారం తల్లాడ మండల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భాజపా మండల అధ్యక్షులు ఆపతి వెంకట రామారావు, కోఆపరేటివ్ సెల్ జిల్లా కన్వీనర్ తేజావత్ బాలాజీ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా నాగులు మాట్లాడుతూ రైతాంగానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిరాశే మిగిల్చిందన్నారు. తక్షణమే రైతు భరోసా, వ్యవసాయ కౌలు రాష్ట్ర వ్యాప్తంగా అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు చౌడ నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి గాదె కృష్ణారావు, కార్యదర్శి రాయల రమేష్, నాయకులు, దళిత మోర్చా మండల అధ్యక్షుడు గొల్లమండల నరేష్, సంగీతం సాయి చందు, చల్లా నరేష్, తమ్మిశెట్టి కృష్ణ, ఎల్లంకి సుధాకర్, రైతులు పాల్గొన్నారు.

## మల్సూరు తండాలో శీత్లా పండుగ వేడుకలు



*తల్లాడ, జులై 09, (ప్రభాతవార్త*

మండల పరిధిలోని మల్సూరు తండా గ్రామంలో శీత్లా పండుగ వేడుకలను బంజారా సోదర సోదరీమణులు సాంప్రదాయ ప్రకారం మంగళవారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎల్‌హెచ్‌పిఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బంజారా సోదరులు ఒకే రోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వర్షాలు బాగా కురవాలని, పంటలు బాగా పండాలని, రాష్ట్రంలో ఉన్న ప్రజలు సస్యశ్యామలంగా ఉండాలని, తండాలో ఉన్న సాతిభవానిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు రవి నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఎంపిటిసి మోహన్ నాయక్, మాజీ సర్పంచ్ లింగా నాయక్, మాన్సింగ్ నాయక్, బిక్కు నాయక్, యేసు నాయక్, జోగా నాయక్, చమ్మన్ నాయక్, వాలియా నాయక్, సక్రియ నాయక్, మీరు నాయక్, సైదా నాయక్, బాలు నాయక్, హుసేని బాయి, బద్రి బాయి, పద్మాబాయి, దివిలి బాయి, తిరుపాబాయి, అమర్‌సింగ్ నాయక్, తండా వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**నేలకొండపల్లి, జూలై 9 ప్రభాతవార్త:**

అమరజీవి నూతక్కి గంగాధర్‌రావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన నేలకొండపలి ్ల లోని రావెళ్ళ భవన్ నందు నిర్వహించనున్న 19వ నెలనెల ఉచిత వైద్య శిభిరంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్దానిక ఎన్‌జిఆర్ సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు వెల్లడించారు. మంగళవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు స్దానిక విలేకరులతో ఏటుకూరి రామారావు మాట్లాడుతూ ఈ వైద్య శిభిరంలో బిపి, షుగర్, చెవి, ముక్కు, గొంతు వ్యాధులతో పాటు కంటి వ్యాధులు, ఇతర అనారోగ్య సమస్యలకు కూడా ఉచితంగా వైద్య సేవలు అందించనున్నారని చెప్పారు. ఈ వైద్య శిభిరంలో డాక్టర్ కొల్లిఅనుదీప్ ఎంబిబిఎస్ ఎండి (జనరల్ మెడిసన్), డాక్టర్ గుడిపూడి రాజేష్, ఎంబిబిఎస్, చెవి,ముక్కు, గొంతు



వ్యాధుల నిపుణులు రోగులకు వైద్య సేవలను అందిస్తారని ఆయన చెప్పారు. ఖమ్మం శరత్ మాక్సి విజన్ వారు ఉచిత కంటి వైద్య సేవలను అందిస్తారని ఆయన అన్నారు. రోగులు రెండు, మూడు రోజులు ముందుగానే షుగర్ టెస్ట్‌లు చేయించుకుని రిపోర్టులు తీసుకుని వైద్య శిభిరంకు రావాలని ఆయన చెప్పారు. బిపి షుగర్ రోగులకు వంద రూపాయలకే ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతు ందన్నారు. ఉదయం 6గంటల నుండి ఉదయం 10గంటల వరకు మాత్రమే వైద్య శిభిరం ద్వారా వైద్య సేవలు అందచేస్తారని ఆయన చెప్పారు. బిపి, షుగర్ రోగులకు నెలకు సరిపడా మందులను రూ.100లకే రోగులకు అందచేస్తారని చెప్పారు. పేదలకు వైద్యంను మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సేవా దృక్పధంతో నెల నెల వైద్య శిభిరంను ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ వైద్య శిభిరంకు ప్రజల నుంచి విశేషంగా ఆదరణ లభిస్తోందని ఆయన చెప్పారు. మరిన్ని వివరాలకు ఈ క్రింది సెల్ ఫోన్ నెంబర్‌లు 9490098225, లేదా 9030897480, లేదా 9949592544, లేదా 9110364581 లలో సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఆర్ సేవా కమిటీ నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవి రామిరెడ్డి, కట్టెకోల వెంకటేశ్వర్లు, వల్లంచెట్ల భాస్కరరావు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి

**పెనుబల్లి, జులై 09, ప్రభాతవార్త**

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే ఇవ్వాలని సిఐటియు ఖమ్మం జిల్లా నాయకులు పి. రమ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్ధానిక చలమాల సూర్యనారాయణ భవనం నుండి ఎమ్మార్వో కార్యాలయం, ఎంఈఓ కార్యాలయం వరకు మధ్యాన్న భోజన కార్మికులు ప్రదర్శన చేసి, ధర్నా నిర్వహించి తహశీల్దార్ ప్రతాప్‌కు, ఎంఈఓ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు ఖమ్మం జిల్లా నాయకులు పి. రమ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే విడుదల



చేయాలని, కోడిగుడ్డుకి బడ్జెట్ ఎక్కువగా కేటాయించాలని, తక్షణమే బిల్లులను ఇవ్వాల్సి న బాధ్యత అధికారులకు ఉందని ఆమె అన్నారు. సిఐటియు రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ. 10 వేలు ఇవ్వాలని, గత ప్రభుత్వం ప్రకటించిన గౌరవ వేతనం రూ. 2 వేలను కూడా నేటి వరకు పెండింగ్‌లో ఉంచడం చాలా దురదృష్టకరమని, తక్షణమే పెంచిన వేతనాన్ని ఇస్తూ, విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జాజిరి శ్రీనివాసరావు, గాయం తిరుపతిరావు,సిఐటియు ఖమ్మం జిల్లా కమిటి సభ్యురాలు ఎం. నాగమణి, పెనుబల్లి మండల మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకులు టి. ధనలక్ష్మి, గరిడేపల్లి లక్ష్మీ, చావల నీలమ్మ రాణి, గరిడేపల్లి సుగుణ, నాగరత్నం, నాగేశ్వరరావు, రాధ, దుర్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నా కుమారుడు నిండు ప్రాణాన్ని కాపాడండి... ఆర్ధిక సహాకారం అందించి ఆదుకోండి....

**కామేపల్లి, జూలై 9 ప్రభాతవార్త:**



కామేపల్లికి చెందిన నిరుపేద యువకుడు అమరబోయిన రాజేష్ (26) గత 15రోజులుగా పన్ యాంక్రియాటీక్ లివర్ ఇన్ఫెక్ష న్‌తో బాధపడుతున్నాడు.అతని ఆరోగ్యం చాలా ప్రమాదకర స్దితిలో ఉంది.దీంతో కుమారుని ఆరోగ్యం కోసం తండ్రి ఖమ్మం, వరంగల్, హైదరాబాదులో పలు హాస్పిటల్‌లో చిక ిత్స జరిపించారు.కానీ వారంతా ప్రమాదకర స్దితిలో అతని ఆరోగ్యం ఉందని మెరుగైన వైద్యం అందించాలని కోరటంతో అతనిని హైదరాబాదులోని విలినెస్ హాస్పిటల్‌లో చికిత్స నిమిత్తం చేర్పించి వైద్యం నిర్వహిస్తున్నారు.హాస్పిటల్‌లో ఇప్పటికే రూ.5లక్షల వరకు ఖర్చు అయిపోయింది.ప్రస్తుతం ఉన్న వైద్యశాలలో మెరుగైన వైద్య చికిత్స కోసం చాలా ఖర్చుతో కూడుకుని ఉంది.రెక్కల మీద బతికే మా కుటుంబం వైద్య చికిత్స కోసం డబ్బులు చెల్లించే పరిస్దితి లేకుండా పోయిందని కడు పేదరికంలో ఉన్న మా కుటుంబ రెక్క ఆడితే కాని డొక్కాడని పరిస్దితి ఉందని అన్నారు.చావు బతుకుల్లో ఉన్న మా అబ్బాయిని బతికించేందుకు తమకు తోచిన సహాయ సహకారాలు అందించవల్సిందిగా చెతులెత్తి దాతలను ప్రార్ధిస్తున్నట్లు రాజేష్ తండ్రి అమరబోయిన గురవయ్య వారి కుటుంబ సభ్యులు మంగళవారం కోరారు.

## ఘనంగా సీత్లా పండుగ

**కామేపల్లి, జూలై 9 ప్రభాతవార్త :**



కామేపల్లి మండలంలో సీత్లా పండుగను గిరిజనులు మంగళవారం [illegible] నిర్వహించారు. సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో గిరిజన వేషధారణతో పండుగను కోలాహాలంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వరుణ దేవుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, పశువులు బాగుండాలని, ప్రజలందరూ క్షేమంగా ఉండాలని గిరిజన బంజారాలు ప్రతియేటా నిర్వహించే సాంప్రదాయ పండుగ సీత్లా పండుగను జరుపుకున్నారు. మండలంలోని గరిడేపల్లి, జోగ్గూడెం, నెమలిపురి, కామేపల్లి, గోపాలపురం, పెద్దలచ్చుతండా తదితర గ్రామాల్లో పండుగను జరుపుకున్నారు. ఆనందోత్సవంతో సందడి చేశారు. గిరిజన మహిళలు నృత్యాలు చేసి గిరిజన సాంప్రదాయాన్ని, సీత్లా పండుగ గొప్పతనాన్ని చాటిచెప్పారు.



## కామేపల్లిలో భారీ వర్షం...

**కామేపల్లి, జూలై 9 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు వర్షం కురిసింది. చాలా రోజుల తర్వాత వర్షం కురవడంతో వాలి పోతున్న పత్తి పంట, వరి నారుమళ్ళకు ఈ వర్షం జీవం పోయటంతో ఇటు రైతుల్లో అటు వ్యవసాయ కూలీల్లో ఆనందం వెల్లి విరిసింది. వర్షం రాకతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వాతావరణం చల్లబడటంతో ప్రజలు కొంత ఊరట చెందారు. కాగా ఏజన్సీ మండలంలో సీత్లా పండుగ జరుపుకుంటున్న సమయంలో జోరుగా వర్షం కురవడంతో ఆనందోఉత్సాహంతో గిరిజన రైతులు, మహిళలు, యువజనులు నృత్యం చేసి సందడి చేశారు. తద్వాత ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వర్షం రాకతో గ్రామాల్లో అంతర్గత రహదారులు బురదమయమైయ్యాయి. దీంతో ప్రజలు ముఖ్యంగా రాకపోకలకు అంతరాయం కలగడంతో వాహనదారులు అవస్దలు పడ్డారు. ఈ వర్షం కాసుల వర్షంగా రైతులు అభివర్ణించారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## సిపిఎం సీనియర్ నాయకుడు బంగారు మృతి



**నేలకొండపల్లి, జూలై 9 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి పట్టణంకు చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు పగిడికత్తుల బంగారు (86) మంగళవారం అనార్యోగంతో మృతి చెందారు. మృతుడు పగిడికత్తుల బంగారుకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ మృతి సమాచారం తెల్సి న వెంటనే నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, మందడపు మురళీకృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావులు మృతుడు పగిడికత్తుల బంగారు భౌతికకాయం పైన ఎర్రజండా కప్పి ఘనంగా నివాళులు అర్పించారు. సిపిఎం పార్టీ కోస ం పగిడికత్తుల బంగారు చేసిన సేవలను వారు కొనియాడారు. మృతుడు పగిడికత్తుల బంగారు కుటుంబ సభ్యులకు వారు తమ ప్రగాడ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వల్లంచెట్ల భాస్కరరావు, డివైఎఫ్ఐ నాయకులు బొడ్డు మధు, వెంకన్న, సోడెపొంగు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి

**నేలకొండపల్లి, జూలై 9 ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్నం భోజనం కోసం నాణ్యమైన బియ్యంను సరఫరా చేయాలని నేలకొండపల్లి మండల ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఎన్.హరీష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మధ్యాహ్నం భోజనం కొరకు అవసరమైన నిధులను మంజూర్ చేయాలని ఆయన కోరారు. మంగళవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, యుపిఎస్ ఎంపిపిఎస్ పాఠశాలలను ఎస్ఎఫ్ఐ మండల కమిటి ఆధ్వర్యంలో విద్యార్దుల బృందం సందర్శించి సర్వే నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్నం భోజనం తయారు చేస్తున్న తీరును వారు పరిశీలించారు. అనంతరం, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఎన్.హరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్నం భోజనం అమలు పై విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడిందని ఆయన ఆరోపించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు నెల కావస్తున్నా నేటి వరకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్దులకు సరిపడా పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌లను పంపిణి చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు షేక్.మౌలానా, అరవింద్, యశ్వంత్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

**కామేపల్లి, జూలై 9 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని శ్రీరామ్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు జక్కుల వెంకటేశ్వర్లు, కెవి రమణలు బదిలీల్లో ఈ పాఠశాల నుండి వేరే పాఠశాలలకు బదిలీ కావడంతో మంగళవారం ఘనంగా గ్రామస్తులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు సన్మానించారు. ఈ పాఠశాలలో గత 8సంవత్సరాల నుండి పనిచేస్తున్న ప్రదానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, కెవి రమణను ఘనంగా సన్మానించారు ఈ పాఠశాలలో చదివిన పిల్లలు విద్యారంగంలో ముందు న్నారని భూక్యా రాజేష్ తెలిపారు. వెంకటేశ్వర్లును కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎంసి చైర్మన్లు భూక్యానందా నాయక్, రమేష్‌బాబు, సింగ్, గ్రామ పెద్దలు ఆంగోత్ రాందాసు నాయక్, భూక్య శ్రీను, బానోత్ బావ్‌సింగ్, భూక్యా నాగేష్‌రావు, అంగన్‌వాడి టీచర్ భూక్యా స్వరూప, ఆంగోత్ రాంచందర్, ఆంగోత్ గీత, పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల

**పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం**

**అతి త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా గోదావరి జలాల విడుదల**





ములకలపల్లి, జులై 9, ప్రభాతవార్త: మండల పరిధిలోని పూసుగూడెంలో నిర్మిస్తున్న సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పంప్ హౌజ్ పనులను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. వీలైనంత త్వరగా ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని, ఎటువంటి ఇబ్బందులు కలిగిన తనకు తెలియజేయాలని తెలిపారు. అనంతరం ఇరిగేషన్ వివిధ శాఖల అధికారులతో మంత్రి తుమ్మల సమీక్ష సమావేశం నిర్వహించారు. విదేశీ టెక్నాలజీతో నిర్మించిన పంప్‌హౌజ్ మోటర్లను పరిశీలించేందుకు చైనా నుండి టెక్నీషియన్లు రావల్సి ఉందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ద్వారా వారిని రప్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. వాళ్ళు వచ్చిన అనంతరం రెండు పంప్‌హౌజ్‌లను టెస్ట్ చేయాల్సి ఉందన్నారు. ఈ నెలాఖరు లోగా ఈ రెండు పంప్‌హౌజ్‌లను ట్రయల్‌రన్ చేసుకొని ఆగస్టులో ఎన్యూర్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను వైరా రిజర్వాయర్‌కు అతి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా నీటి సరఫరాను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది అనుకున్న సమయానికి కృష్ణాజలాలు శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులకు రాకపోయినా వైరా ప్రాజెక్ట్ నుండి ఉన్న నాగార్జున సాగర్ ఆయకట్టుతో పాటు లంకాసాగర్ ప్రాజెక్టుల మధ్యలో గల ప్రధాన ట్యాంక్‌లను నింపుకొని గోదావరి జలాలను పంపించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈ పంప్‌లు బిగించి మూడు సంవత్సరాలు అయింది కాబట్టి ఈ సంవత్సరం ట్రయల్ రన్ చేయకపోతే పంపింగ్‌కు ప్రమాదం వచ్చే అవకాశం ఉందని కాబట్టి ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ పంప్‌హౌజ్‌ల యొక్క మోటర్లు అనగా పూసుగూడెం, కమలాపురం లలో గల మోటర్లు అన్నింటిని పరిశీలించనున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో జులూరుపాడు టన్నల్ అయ్యేలోపులో గోదావరి జలాలను వాడుకోవడం పంప్‌హౌజ్‌లను వినియోగంలోకి తీసుకు రావడం, వీటిని చెడిపోకుండా చూసుకునే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం ఉంది కావున దానికి తగ్గట్టుగా కార్యాచరణ చేస్తు పనులను పూర్తిచేస్తున్నట్లు తుమ్మల తెలిపారు. గోదావరి జలాల విడుదలతో రైతుల కళ్లల్లో ఆనందం చూడాలని ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఇరిగేషన్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్త బస్టాండ్ బైపాస్ రోడ్‌పై అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

**సిపియం. నేత వై.విక్రమ్**

ఖమ్మం కార్పొరేషన్, జులై 9, ప్రభాత వార్త : ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డుకు నూతన బస్టాండ్ రావడంతో బైపాస్ రహదారిపై కనీస మున్సిపల్ ప్రమాణాలు పాటించకుండా భవిష్యత్తులో ట్రాఫిక్‌కు కూడా తీవ్ర ఆటంకాలు కల్గే విధంగా కడుతున్న నిర్మాణాలపై కార్పొరేషన్ అధికారులు విచారణ జరిపించి తగు చర్యలు తీసుకోవాలి అని సిపియం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపియం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్‌కు ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బస్టాండ్ రాకతో బైపాస్ రోడ్డుకు ఇరువైపులా బహుళ అంతస్థుల నిర్మాణాలు వేగంగా కడుతున్నారు. అవి కానీ ఎక్కడా కనీస మున్సిపల్ ప్రమాణాలు పాటించకుండా డైరెక్ట్‌గా బైపాస్ రోడ్డు మీదకు వచ్చి నిర్మాణాలు కడుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ నిబంధనలు ప్రకారం నిర్మాణాలు చేయకుండా కనీసం సెట్ బ్యాక్ లేకుండా, భద్రతా పరంగా చర్యలు తీసుకోకుండా భవనాలు కడుతున్నారు. అని విమర్శించారు. కొద్దిమంది కార్పొరేషన్ అధికారులు చూసీ చూడనట్లు వదిలేసి వెళ్లిపోతున్నారు అని ఆరోపించారు. ఇలాగే నిర్మాణాలు కొనసాగిస్తే భవిష్యత్తులో ట్రాఫిక్ పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారు అని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే అన్ని బిల్డింగ్‌లను కార్పొరేషన్ అధికారులు చెక్‌చేసి నిబంధనలు పాటించే విధంగా చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. నిబంధనలు ప్రకారం లేని బిల్డింగ్‌లను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు జె.వెంకన్న బాబు, సి.హెచ్. భద్రం, నాగేశ్వరరావు, కృష్ణ, గుమ్మడి బిక్షం, యస్.కె. షఫి తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్‌గా పొదెం

**హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు**

పినపాక, జులై 09, ప్రభాతవార్త

పిసిసి ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు పొదెం వీరయ్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించడం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో విజయోత్స వాలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి కార్యకర్తలతో ర్యాలీ తీస్తూ నినాదాలు చేశారు. అనంతరం క్రాస్‌రోడ్డు జంక్షన్‌లో కార్యకర్తలు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. రామనాథం మాట్లాడుతూ పార్టీలో సుదీర్ఘకాలం సేవలు అందిస్తూ ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఉంటూ క్లిష్ట కాలంలో కార్యకర్తలను కాపాడుకుంటూ పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన ధీరుడు పొదెం వీరయ్య అని కొనియాడారు. అడవి తల్లి బిడ్డగా పేరున్న వీరన్న ఏజెన్సీలో నెలకొన్న పోడు భూముల వివాదాలు సమర్థవంతంగా పరిష్కరిస్తారనే నమ్మకంతోనే ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కొంబత్తిని శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రటరీ జక్కా వెంకటేశ్వర్లు, మండల మైనార్టీ అధ్యక్షులు షేక్ మదార్ సాహెబ్, ఎస్టీ సెల్ నాయకులు కొమరం రమేష్, యాలం బుజ్జిబాబు, రైతు కిసాన్ నాయకులు, ఏలూరి వెంకట రెడ్డి, సీనియర్ నాయకులు గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కాంతారావు ఉన్నారు.



## మణుగూరులో భారీ వర్షం

మణుగూరు, ప్రభాతవార్త, జులై 9 : మణుగూరు మండలంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు ప్రవహించడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మండలంతోపాటు మున్సిపాలిటీలోని పలు గ్రామాల్లో వర్షపు నీరు ఇండ్లలోకి రావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మణుగూరు, భద్రాచలం, మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారిపై భారీగా వరద నీరు చేరడంతో ప్రజలు వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాగులు, వంకలు పొంగి పొర్లే అవకాశం ఉందని వాటిని దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. మణు గూరు ఏరియాలో భారీ వర్షం కురవడంతో అంత ర్గత రోడ్లు బురదమయమయ్యాయి. వర్షపు నీరు ఓసీ క్వారీలోకి చేరడంతో బొగ్గు, ఓబీ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడింది. ఏరియా అధికారులు ఓసీ క్వారీలోని నీటిని మోటార్ల ద్వారా బయటకు పంపారు.

## హోంగార్డు అధికారులకు ఆర్థిక సాయం

క్రైం ఖమ్మం, జులై 9, ప్రభాతవార్త: జిల్లాలోని హోంగార్డ్ అధికారులకు ఆర్థిక సహాయాన్ని మంగళవారం పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అందజేశారు. అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న హోంగార్డుల కుమార్తెల వివాహ నిమిత్తం మంజూరైన ఆర్థిక సహాయం అందించారు. ఈ నగదును చెక్కుల రూపంలో పోలీస్ కమిషనర్ సమక్షంలో హోంగార్డు వెంకటేశ్వర్లు, ఉపేందర్, నవీన్, కోటేశ్వరరావు, కిషన్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఎస్‌పి సుశీల్‌సింగ్, ఆర్ఐ సురేష్, హోంగార్డు అసోసియేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## సింగరేణిపై కేంద్రం కుట్రలను ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలి

- ప్రతిఘటన ఉద్యమాలతో సింగరేణిని పరిరక్షించుకుంటాం
- బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియను కేంద్రం విరమించుకోవాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం, జూలై 9 – ప్రభాతవార్త: చట్టసభల్లో ఉన్న మందబలంతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డగోలు నిర్ణయాలు, చట్టాలను తీసుకొస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ప్రైవేట్‌కు దారాదత్తం చేస్తోందని, అందులో భాగంగానే తెలంగాణలోని సింగరేణి సంస్థను దశలవారీగా నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందని, ఈ చర్యలను ప్రతిఘటన ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బొగ్గు బ్లాకులను వేలం వేసేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట గుర్తింపు సంఘం ఏఐటీయూసీ చేపట్టిన మూడు రోజుల రిలే నిరాహార దీక్షల సందర్భంగా శిబిరాన్ని సీపీఐ రాష్ట్ర సమితి పక్షాన సంఘీభావం తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తెలంగాణపై కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని, దశల వారీగా సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసి,బొగ్గు బ్లాకులను కార్పోరేట్ శక్తులకు, అదానీ, అంబానీ లాంటి కుబేరులకు కట్టబెట్టే చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ సంస్థలకు తాకట్టు పెట్టిన కేంద్రం మరో అడుగు ముందుకు వేసి తెలంగాణకు మనిహారంగా ఉన్న సింగరేణిని లేకుండా చేసే చర్యలకు పూనుకుంటుందన్నారు. తెలంగాణలోని బొగ్గు బ్లాకులు ప్రైవేటీకరణ చేస్తే కోల్‌బెల్టు ప్రాంతాల భవిష్యత ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరించారు. ప్రజలు అప్రమత్తమై కేంద్ర చర్యలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దమానమలపాటి శేషయ్య, వీరస్వామి, వంగా వెంకట్, క్రిష్టఫర్, కత్తెర్ల రాములు, సందెబోయిన శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, సురేందర్, పి.చంద్రయ్య, ఆరె రాజు, అంకం రాజయ్య, కుమార్‌రావు, గంగాధర్‌లు పాల్గొన్నారు.

## ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి**



మణుగూరు, ప్రభాతవార్త, జులై 9 : ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మున్సిపాలిటీలోని కమలాపురం, అన్నారం, చిన్నరావిగూడెం తదితర గ్రామాల్లో పర్యటించారు. అనంతరం ముంపు ప్రాంతాల ప్రజలకు గోదావరి వరదలపై, యువతకు సైబర్ క్రైమ్, డ్రగ్స్ నివారణ మీద అవగాహన కల్పించారు. వర్షాల పట్ల ముంపు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, వర్షాలు భారీగా కురిసే అవకాశం ఉందని, గోదావరి పరివాహక ప్రాంతంలోని గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరదల సమయంలో అధికారులు అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగానే అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## ఎమ్మెల్యే గారూ ... మీ హామీని నిలబెట్టుకోవాలి

**-అచ్యుతాపురం గ్రామస్తుల మొర**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల పరిదిలోని అచ్యుతాపురం గ్రామానికి వెళ్ళే



రహదారి శిథిలా వస్థకు చేరి రహదారిపై ఉన్న కల్వర్ట్ కుంగి ఆ గ్రామానికి వెళ్ళే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గతంలో జరిగిన ఎంపీ ఎలక్షన్‌లో భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ఆ గ్రామస్తులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. రహదారి నిర్మించాలని అప్పటి వరకు ఎంపీ ఎలక్షన్‌లో గ్రామస్తులంతా ఓటింగ్‌కు పాల్గొనబోమని భీష్మించుకు కూర్చున్న తరుణంలో భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అచ్యుతాపురం గ్రామం వెళ్ళి గ్రామస్తులకు రహదారి నిర్మాణంపై హామీపై ఆనాడు హామీ ఇచ్చారని కానీ ఇంత వరకు రహదారి నిర్మాణం జరగలేదని, కృంగిన కల్వర్టు అలాగే ఉందని అటువైపు వెళ్తున్న వాహనాలు,కల్వర్టులో ఇరుక్కుని వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నారని, ఆ రహదారిపై వెళ్ళేటప్పుడు ప్రమాదాలు సైతం చోటుచేసుకుంటున్నాయని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నిలపెట్టుకోవాలని ఆ గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తెలంగాణ ర్త్రాష రైతు సంఘం (సీపీఐ అనుబంధ) జిల్లా కమిటీ ఎన్నిక

**-రాష్ట్ర రెండవ మహాసభలో ఏకగ్రీవంగా ఎంపిక**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



సీపీఐ అనుబంధం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దుమ్ముగూడెం మండలం గంగోలు గ్రామం వద్ద సోమవారం జరిగిన ఏఐకేఎస్ రాష్ట్ర మహాసభల్లో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 21 మంది కార్యవర్గం 38 మంది కౌన్సిల్ సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా చంద్ర నరేంద్ర, ముత్యాల విశ్వనాధంలను,సహాయ కార్యదర్శిగా దుమ్ముగూడెం మండలానికి బొల్లోజు వేణుతో పాటు 21 మంది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ... ఏఐకేఎస్ ఆధ్వర్యంలో రైతు సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని వారు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని బట్టిగూడెం గ్రామానికి చెందిన చిలకముత్యాలరావు (42) అనే వ్యక్తి సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. ఈ నెల 3వ తేదీన మృతుడు ముత్యాలరావు ఇంట్లో కిరాణా సామాన్ల నిమత్తం లక్ష్మీనగరం గ్రామం వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా కాటాయిగూడెం గ్రామ శివారులో ఎదురుగా ద్విచక్రవాహనం వస్తున్న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం కిష్టారం గ్రామానికి చెందిన కణితి కృష్ణ అతివేగంగా నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ ముత్యాలరావు వెళ్తున్న మోటారు సైకిల్‌ను ఢీ కొట్టాడు. దీంతో ముత్యాలరావుకు తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా ... మెరుగైన వైద్యం కోసం ఖమ్మంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ముత్యాలరావు మృతిచెందాడు. జరిగిన దుమ్ముగూడెం హెడ్‌కానిస్టేబుల్ రాజేందర్ దర్యాప్తు చేస్తున్నారు.

## ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శిగా పాండవుల భిక్షం

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



అఖిత భారత కిసాన్ సభ జిల్లా రెండవ సభల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బూర్గంపహాడ్ మండల పరిధిలోని టేకులచెరువు గ్రామానికి చెందిన పాండవుల భిక్షం జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావ, ఏఐకేఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు పశ్యపద్మ భాగం హేమంత్‌రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా భిక్షం మాట్లాడుతూ .. తనపై నమ్మకంతో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనకిచ్చిన పదవిని బాధ్యతతో వ్యవహరిస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విదానాలు చేపడితే సమస్యల మీద= రాజీలేని పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు.

## గుడుంబాతో చితికిపోతున్న బ్రతుకులు

**-సారా మహమ్మారికి బానిస అవుతున్న యువత**

**-కట్టడి చేయలేని ఎక్సైజ్ శాఖ అధికారులు**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

నాటుసారాతో చితికిపోతున్న బ్రతుకులు .. సారా మహమ్మారికి యువత బానిస అవుతుంది .. కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి .. బూర్గంపహాడ్ మండలంలో కొన్ని సంవత్సరాలుగా ఆగని గుడుంబా కారణంగా మరణాలు సంబవిస్తున్నాయి. గుడుంబా సేవించి రోడ్ల మీదనే యువకులు పడుకుంటూ దర్శనమిస్తున్నారు. పూర్తిఆ వాటిని బానిసలై పోతున్నారు. గుడుంబా, సారాయి వలన అనేకకుటుంబాలు కుటుంబ పెద్దలను కోల్పోయి వీధిన పడుతున్నాయి. గుడుంబా తయారీకి కొందరు కుటీర పరిశ్రమగా ఎంచుకుని బానిసైనా వ్యక్తులు పట్టుమని 30 సంవత్సరాలు దాటకుండానే అనారోగ్యంతో చనిపోతున్నారు. ప్రభుత్వం మారిన గుడుంబా తయారీ కేంద్రాలు, బెల్ట్‌షాపులలో గుడుంబా విక్రయాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి. వీటిని నియత్రించేందుకు ఎక్సైజ్ శాఖకు సమాచారం అందించినప్పటికి వీటిని అరికట్టడంలో ఎక్సైజ్ శాఖ అధికారులు అడపా, దడపా దాడులు చేస్తున్నప్పటికి పూర్తిస్థాయిలో నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామగ్రామాన 24 గంటల మద్యం అందుబాటులో ఉన్న బెల్ట్‌షాపుల్లో గుడుంబా విక్రయాలు జరుగుతుండడంతో తద్వారా యువకులు, మద్యానికి బానిసై మూడు పదుల వయస్సు దాటకుండానే తనువు చాలిస్తున్నారు. విద్యార్థులు కూడా మద్యానికి అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును నిర్మించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడుంబా తయారీ వ్యవస్థను నిర్మూలించి వాటి స్థానాల్లో వృత్తిపరమైన రాయితీ కల్పించి సమాజంలో ఉపయోగపడే సొంత వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించాలని తద్వారా పేద బ్రతుకులు బాగుపడతాయని పలువురు కోరుతున్నారు. ఇకనైనా సంబంధిత శాఖ అధికారులు మండల కేంద్రంలో, నాగినేనిప్రోలురెడ్డిపాలెం, అంజనాపురం, మోతె, సారపాక గుడుంబా సారాయిని, పూర్తిగా నిర్మూలించే విధంగా తగు చర్యలు చేపట్టాలని అన్ని వర్గాల మహిళలు, మహిళా సంఘాలు, మేధావులు కోరుతున్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

*భద్రాచలంక్రైం ,ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని, వెంటనే అమాలు చేయాలని, అదేవిధంగా ప్రధానమంత్రి పంటల బీమా యోజనను వెంటనే అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ భద్రాచలం మండలకమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం తహసిల్దార్ కార్యాలయం వద్ద దర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. అనంతరం తహసిల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మారావు (దర్మా), మండల అధ్యక్షుడు ములిశెట్టిరామ్మోహన్‌రావు, సీనియర్ నాయకులు నిడదవోలు నాగబాబు, కిసాన్‌మోర్చా మండల అధనక్షుడు సుంకర మోహన్‌కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీహరి, బీజేపీ మోర్చా మండల అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షుడు సూరత్ సుదర్శన్, మండల కార్యదర్శిలు కెల్లా అప్పారావు షేర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చదువులపై దృష్టి పెట్టి ఉద్యోగాలు సాధించాలి

**-యువతకు స్పోర్ట్స్ కిట్లు అందజేసిన ఏఎస్పీ అంకిత్ కుమార్**

*చర్ల, ప్రభాతవార్త:*



యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని భద్రాచలం ఏఎస్‌పీ అంకిత్ కుమార్ అన్నారు. మండలంలోని చర్ల, గుంపెనగుడం, దండుపేట, ఆర్ కొత్తగూడెం, సున్నంగుంపు, కుదునూరు, బూరుగుపాడు, చింతగుప్ప, రామచంద్రాపురం, గన్నవరం, ఉప్పరిగుడం, కొయ్యూరు, చీమలపాడు, విప్లబాడు, సుబ్బంపేట, జూనియర్ కాలేజ్, సింగసముద్రం సుమారు 22 గ్రామాల యువతకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో స్పోర్ట్స్ కిట్లను భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్‌పీ మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తుకు కేంద్ర బిందువు యువత అని, యువత తలుచుకుంటే ఎన్నో విజయాలను సునాయాసంగా అందుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని, అంతటి శక్తి యువతకు ఉందని అన్నారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా చదువులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని కోరారు. తద్వారా గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని అన్నారు. యువత క్రీడలు ఆడడంతో శరీరానికి వ్యాయామం అవుతుందని, యువత గంజాయి, జూదం వంటి చెడు అలవాట్లకు ఇతర చెడు మార్గాల వైపు వెళ్లకుండా చదువులపై, క్రీడలపై దృష్టి సారించాలని తెలిపారు. చదువుకునే విద్యార్థులకు, యువ క్రీడాకారులకు ప్రోత్సాహం ఇవ్వటానికి తాము ఎల్లవేళలా ముందు ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ ఏ.రాజు వర్మ, ఎస్ఐ ఆర్.నర్సి రెడ్డి, సిఆర్పిఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రభుత్వ భూమిని కాపాడాలని దీక్ష

*చర్ల, ప్రభాతవార్త :*



కబ్జాకు గురవుతున్న కన్యకాపరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ ఆలయ కమిటీ, సీపీఐ (ఎం.ఎల్)మాస్‌లైన్ పార్టీ చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ దీక్షలకు సీనియర్ పాత్రికేయుడు దొడ్డ ప్రభుదాస్,బీఆర్ఎస్ పర్టీ నాయకులు లంక రాజు, దొడ్డి తాతారావు, బీజేపీ నాయకులు, విశ్వబ్రాహ్మణ సంఘం మండల కన్వీనర్ గుంటుపల్లి రమేష్‌బాబు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రభుత్వ భూమిని ఆక్రమించి కట్టిన ఇళ్ళుకు నో అబ్జక్షన్ సర్టిఫికేట్ పంచాయతీ వారు ఎలా ఇచ్చారని, విద్యుత్ అధికారులు కరెంటు మీటర్ ఎలా ఇస్తారని, ఇది పలు రకాల అనుమానాలకు తావిస్తుందని, తక్షణమే పంచాయతీ వారు ఇచ్చిన నో అబెక్షన్ సర్టిఫికేట్‌ను, కరెంటు మీటర్లను రద్దు చేయాలని, ఆక్రమణకు గురైన దేవాలయ భూమిని రెవెన్యూ,



స్వాధీన పరుచుకుని ఆలయ కమిటీ కాబోవుని రాతపూర్వకంగా అప్పగించాలని డిమాండ్ చేశారు. మండల తహసిల్దార్ స్పందించి తప్పకుండా ఆ భూములపై విచారణ జరిపించి స్వాధీన పరుచుకుంటామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో దీక్షను విరమించారు. ఆలయ కమిటీ సభ్యులు, సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ చర్ల మండల కార్యదర్శి కొండా కౌశిక్ మాట్లాడుతూ .. దీక్ష విరమించాలని 15 రోజుల్లో కన్యకాపరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమిలో నిర్మించిన నిర్మాణాలను తొలగించాలని, లేదంటే మళ్ళీ ఉద్యమిస్తామని అన్నారు.